WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మే 30, 2024 | సంపుటి - 20 | సంచిక 259 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## నిబంధనల మేరకే అనుమతి



- సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులకు అనుమతి
- కొత్త మద్యం బ్రాండ్లపై ఎటువంటి దరఖాస్తులు రాలేదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):**

నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ దగ్గరకు ఎటువంటి దరఖాస్తులు రాలేదని ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

▶▶ 2లో..

# నరాలు తెగే ఉత్కంఠ

## పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

- ఊపందుకున్న ఎలక్షన్ బెట్టింగులు
- గెలుపు ఓటమిలపై రచ్చబండ చర్చలు

జూన్ 4 కౌంటింగ్ డే. ఆరోజు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెలువడనున్నాయి. ఈ ఫలితాల కోసం తెలుగు ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. రోజులు, గంటలు గడుస్తున్న కొద్దీ రాజకీయ ఆసక్తిపరులలో హైటెన్షన్ నెలకొంటోంది. దేశంలో జూన్ 1న తుది విడత పార్లమెంట్ పోలింగ్ అనంతరం ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఎన్నికల ఫలితాలపై ఊహాగానాల నివేదికలు సోషల్ మీడియాలలో చక్కర్లు కొడుతున్నాయి.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):**

తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలు తమకే పూర్తి అనుకూలమని కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ధీమాగా చెబుతున్నాయి. రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు ఉన్నాయి. అయితే తమకు డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని మూడు ప్రధాన పార్టీల ముఖ్య నాయకులు లెక్కలువేసి మరీ చెబుతున్నారు. ఈ లెక్కలు నిజమా కాదా అనేది జూన్ 4న తేలనుంది. అప్పటి వరకు అందరి అంచనాలు ఊహాగానాలే అని చెప్పక తప్పదు. ఎందుకంటే పార్లమెంట్ ఓటర్ల తీర్పు ఈవీఎంలలో దాగి ఉంది. ఈవీఎంలు భద్రతా బలగాల రక్షణ వలయంలో దాగున్నాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచారతీరు, ప్రజాస్పందన, నాయకుల పనితీరు, పోల్ మేనేజ్‌మెంట్, ఓటింగ్ సరళి తదితర అంశాల గురించి ప్రధాన పార్టీలు గ్రౌండ్ రిపోర్టులు తెప్పించుకొని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపారనేది రాజకీయ పరిశీలకులకు సైతం అంతుచిక్కడం లేదు.

▶▶ 2లో..

ఊపందుకున్న ఎన్నికల బెట్టింగులుపార్లమెంట్, ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై జోరుగా బెట్టింగులు జరుగుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో ఏ పార్టీ (కూటమి) అధికారంలోకి వస్తుంది.. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు సింగిల్‌గా ఎన్ని ఎంపి సీట్లు వస్తాయి. తెలంగాణలో ఏ పార్టీ ఎక్కువ ఎంపి సీట్లు గెలుచుకుంటుంది. ఆంధ్రాలో అధికారం జగన్‌దా లేక చంద్రబాబు కూటమిదా అనే అంశాలపై లోకల్‌గా పలువురు పందెం వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

## సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్

- ప్రధానంగా ప్రతిపక్ష నేతలపైనే దృష్టి
- నేతలు, జడ్జిలు, స్థిరాస్థి వ్యాపారుల ఫోన్ల ట్యాప్
- వాంగ్మూలంలో పేర్కొన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు

02

**హైదరాబాద్,మే29(నినాదం):**

సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు పాల్పడినట్టు తెలిపారు.

## దశాబ్ది ఉత్సవాలపై కసరత్తు

తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు | సిఎం రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన

**హైదరాబాద్,మే29(నినాదం):**

02

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్చాలన్న నిర్ణయంతో పాటు, జజాతీయ గీతం కూడా రూపుదిద్దు కుంటోంది. ఈ క్రమంలో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణా గీతం, తెలంగాణ లోగో ఎంపిక పై వారిద్దరూ చర్చించారు. . మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో.. గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు పాటకు సంబంధించి పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

## కవితకు మరో ఎదురు దెబ్బ

02

- కవితపై ఈడి ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు
- నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే

**న్యూఢిల్లీ, నినాదం:**



ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

- మధ్యంతర బెయిల్ పొడిగింపునకు నో
- 2న యధావిధిగా లొంగిపోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ,(నినాదం):**



ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది.









# సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్

**మొదటిపేజీ తరువాయి**

ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్ఓటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడిరచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడిరచారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

# దశాబ్ది ఉత్సవాలపై కసరత్తు

**మొదటిపేజీ తరువాయి**

మరోవైపు.. తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉండనున్నాయి. కాకపోతే.. గతంలో ఉన్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని.. తెలంగాణ అనేది ఉద్యమం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుటుందనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. అందుకు అనుగుణంగా చిహ్నాలను పొందుపరిచే అవకాశం ఉంది. కాగా.. రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యతలు అప్పగించగా.. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

**మొదటిపేజీ తరువాయి**

కేజ్రీవాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజ్రీవాల్‌కు ఇచ్చింది. కేజ్రీవాల్ దరఖాస్తు విచారణకు అర్హమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు. మే 17న పీఎంఎల్ఏ కేసులో అతని అరెస్టు చట్టబద్ధత పై సవాలు చేస్తూ ఈడీపై ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం, సుప్రీంకోర్టులోని మరో బెంచ్ కూడా కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ను సంప్రదించాలని కోరింది. అరవింద్ కేజ్రీవాల్ అకస్మాత్తుగా ఆరేడు కిలోల బరువు తగ్గినందున అనేక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ వ్యవధిని ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తిరిగి జైలుకు వెళ్లేందుకు కోర్టు నిర్దేశిరచిన జూన్ 2న కాకుండా జూన్ 9న లొంగిపోవాలని కేజ్రీవాల్ మే 26న దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అతని బరువు ఆరేడు కిలోల వరకు తగ్గిందని, అతని కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని, ఇది తీవ్రమైన కిడ్నీ, గుండె జబ్బులు, క్యాన్సర్‌కు కూడా సూచిక అని పిటిషన్‌లో పేర్కొంది. ముఖ్యమంత్రికి పీఈటీ–సీటీ స్కాన్‌తోపాటు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మే 10న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జూన్ 1వ తేదీ వరకు అంటే 21 రోజుల వరకు కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దాని ప్రకారం జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. దీనికి ఒకరోజు ముందుగా ఏడో, చివరి దశ ఓటింగ్ జరగనుంది. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఈడీ కేజ్రీవాల్ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుడిగా చేర్చింది. ఈ కుంభకోణంతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు, పార్టీకి సంబంధం ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ కుంభకోణంలో ప్రధాన కుట్రదారు అరవింద్ కేజ్రీవాల్ అని, ఇందులో ఇతర ఆప్ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు కూడా ఉన్నారని ఈడీ ఆరోపించింది.

# కవితకు మరో ఎదురు దెబ్బ

**మొదటిపేజీ తరువాయి**

కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.

# నిబంధనల మేరకే అనుమతి

**మొదటిపేజీ తరువాయి**



తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లపై రాజకీయ దుమారం రేగింది.. కొత్త మద్యం బ్రాండ్లకు రేవంత్ సర్కార్ అనుమతులు ఇచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు పలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. సోమ్ డిస్టిలరీస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం, కొత్త మద్యం బ్రాండ్లపై వస్తున్న విమర్శలపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. గత ప్రభుత్వ హయాంలోనే నాలుగేళ్ల కిందట కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ వివరించారు. ప్రొసీజర్ ప్రకారమే బెవరేజెస్ కార్పొరేషన్ నిర్ణయాలు తీసుకుంటుందనీ, కార్పొరేషన్ రోజువారీ కార్యకలాపాలు తన దృష్టికి రావని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు జూపల్లి వివరించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. నిర్ణయం తీసుకునే అధికారం బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఉందని.. దాని ప్రకారమే అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. డిమాండ్ %–% సప్లైని బట్టి కొత్త కంపెనీలకు బేవరేజెస్ కంపెనీ అనుమతులు ఇస్తుందని గుర్తించాలని సూచించారు. సోమ్ డిస్టిలరీస్ రెండు దశాబ్దాలుగా.. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సరఫరా చేస్తోందని.. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనూ కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ గుర్తు చేశారు. బేవరేజెస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2020–21 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2021–22లో 75 లిక్కర్, 8 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2022–23లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2023–24లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపెనీలకు గత ప్రభుత్వం అనుమతులిచ్చిందంటూ మంత్రి జూపల్లి తెలిపారు.

# నరాలు తెగే ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి**

ఈ ఎంపి ఎన్నికల్లో జాతీయ అంశాలు ఓటర్లపై ప్రభావం చూపాయా లేక రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఓటుకి నోటు, స్థానిక హామీలు ప్రజలను ప్రభావితం చేశాయా అనేది తెలియడంలేదు.

## గెలుపోటములపై రచ్చబండ చర్చలు

పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వచ్చిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కూడా ముగియడంతో ఇప్పుడు అందరి చూపు ఎన్నికల ఫలితాలపై పడింది. రాజకీయ శ్రేణుల్లోనే గాకుండా సామాన్య ప్రజానీకంలో సైతం ఇటీవల జరిగిన ఎంపి, ఏపి అసెంబ్లీ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆసక్తి కనిపిస్తోంది. టీవీలలోనే గాకుండా ప్రత్యేక స్క్రీన్లపై ఎన్నికల ఫలితాలు చూడటానికి మిత్రబృందంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆంధ్రాలో అధికార మార్పిడిపై కమ్మ, కాపు సామాజికవర్గాల వారు వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఈ రెండు సామాజికవర్గాల నడుమ ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపిస్తోంది. జగన్ అధికారం కోల్పోతే అది మా గొప్పంటే మా గొప్పని తెలంగాణలో కమ్మ, కాపు సామాజికవర్గాలు వాదించుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలకు ఇంకా ఐదు రోజులే మిగిలి ఉండగా గెలుపోటములపై రచ్చబండ చర్చలు జోరందుకున్నాయి. ఎవరికి వారే తమ పార్టీ అభ్యర్థి గెలుస్తారని ధీమాగా చెబుతున్నారు గ్రామాలలో పంచిన డబ్బులను బట్టి పోలింగ్ బూతుల వారీగా నాయకులు అంచనా లెక్కలు వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు పెరుగుతాయా తగ్గుతాయా అనేది లోకల్ లీడర్లలో టెన్షన్ కలిగిస్తోంది. ఓటింగ్ సరళిపై రకరకాలుగా ఆరా తీస్తున్నారు.

## ఊపందుకున్న ఎన్నికల బెట్టింగులు

పార్లమెంట్, ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై జోరుగా బెట్టింగులు జరుగుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో ఏ పార్టీ (కూటమి) అధికారంలోకి వస్తుంది.. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు సింగిల్‌గా ఎన్ని ఎంపి సీట్లు వస్తాయి. తెలంగాణలో ఏ పార్టీ ఎక్కువ ఎంపి సీట్లు గెలుచుకుంటుంది. ఆంధ్రాలో అధికారం జగన్‌దా లేక చంద్రబాబు కూటమిదా అనే అంశాలపై లోకల్‌గా పలువురు పందెం వేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై ఆన్‌లైన్ బెట్టింగ్ కూడా జోరుగా సాగుతున్నట్లు సమాచారం. వీటికితోడు జూన్ 5న ఫలితం లెక్కించే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై కూడా తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల నడుమ బెట్టింగ్ జరుగుతున్నట్లు వినికిడి. మా పార్టీ లేదా అభ్యర్థి గెలవకపోయినా మీ పార్టీ అభ్యర్థి మాత్రం గెలవరని పరస్పరం రెచ్చగొట్టే వాదనలు చేస్తూ అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, క్యాడర్ పల్లెల్లో స్వల్ప ఘర్షణలకి దిగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కౌంటింగ్ సమయం దగ్గర పడుతుంటే రాజకీయ నాయకుల్లో టెన్షన్ పెరుగుతోంది.

# ఎపి ఎన్నికల కౌంటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

**కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సంఘం**

**ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటించేలా చర్యలు**

**మద్యం దుకాణాల మూసివేత..విజయోత్సవాల నిషేధం**

అమరావతి:

ఎపిలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కౌంటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. భద్రతాబలగాలను రంగంలోకి దింపుతోంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కావడంతో కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, బలగాలను పహారా పెడుతున్నారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించారు. విజయోత్సవాలను నిషేధించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూము అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఇప్పటికే అధికారులకు సూచించారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు సమీక్షించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కౌంటింగ్ పక్రియ చేపట్టేందుకు చేసిన, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల అధికారులు కోరారు. కౌంటింగ్‌కు వచ్చే ఆయా పార్టీల ఏజెంట్లు ముందస్తుగానే పాసులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ వచ్చే అభ్యర్థులు, ఏజెంట్లు వాహనాలను కౌంటింగ్ కేంద్రం వద్దకు అనుమతించేందుకు ముందస్తుగానే పాస్లు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిచ్చేది లేదన్నారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు పక్రియను నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. ఈసారి భారీగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోఅబ్జర్వర్లు తదితరులతోపాటు ఇతర సిబ్బంది కౌంటింగ్ పక్రియ అనుబంధ విధుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య పక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడిరగ్, సూచిక బోర్డులు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి ప్రణాళిక, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు, మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. కౌంటింగ్ రోజు, ఆ తరువాత ఎంత వరకు అవసరమో అంతవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఒకరు గెలిస్తే మరొకరు ఓడతారని, గొడవలు చేసినంత మాత్రాన ఫలితాలు తారుమారు కావన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేంత వరకు అభ్యర్థుల ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం గెలిచిన, ఓటమి పాలైన అభ్యర్థులు, వారి ప్రతినిధులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫలితాలు వెలువడిన తరువాత ఊరేగింపులు, డీజేలకు, ర్యాలీలకు అనుమతులు లేవన్నారు.రౌండ్ల వారీగా ఓట్లు లెక్కింపు చేపట్టి జాప్యం లేకుండా ఫలితాల వెల్లడికి చర్యలు తీసుకుంటున్నట్లు సీఈఓ మీనా తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లో, సెంటర్ బయట జరిగేటప్పుడు అవాంచనీయ సంఘటనలు సంబంధిత రిటర్నింగ్ అధికారి వెంటనే స్పందించాలని తెలిపారు. అలాగే పోలింగ్ రోజున ఈవీఎంలు ధ్వంసం చేసిన కేసులలో ఉన్న వారిని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తర్వాత రోజున హింసాత్మక ఘటనలలో పాల్గొన్న వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించవద్దని మీనా సూచించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 3, 4, 5 తేదీలలో మద్యం అమ్మకాలు నిషేధించినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని హోటళ్లు, లాడ్జీల్లో ముమ్మర తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని డీజీపీ సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓట్లలెక్కింపు కేంద్రంవద్దకు ఎలాంటి ఆయుధాలతో రాకూడదని, మత్తు పదార్థాలు సేవించి రాకూడదన్నారు.

# రోడ్డు ప్రమాదం కాదు...హత్యానే

**హత్య కోణంలో విచారించాలని బాధితుల ఆందోళన**

ఖమ్మం:

రఘునాథపాలెం మండలం హర్యాతండాలో నిన్న జరిగిన కారు ప్రమాద ఘటనపై మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. భర్తే హత్య చేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపిస్తూ మృతురాలు కుమారి కుటుంబ సభ్యులు ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ప్రమాదంలో తల్లి, ఇద్దరు చిన్నారులు మృతిచెందారని, కానీ పిల్లల శరీరంపై చిన్న గాయం కూడా లేదన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగితే చిన్నగాయమూ అవ్వద్దా అంటూ ప్రశ్నిస్తున్నారు. భర్త ప్రవీణ్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని పక్కా ప్లాన్ ప్రకారమే భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేసి ప్రమాదంగా చిత్రీకరించాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్యాతండా వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులు కృషిక(5), క్రితన్య(2)తో సహా తల్లి కుమారి(25) అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే. భర్త స్వల్పగాయాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రవీణ్.. హైదరాబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే బాధితుడి వాదన మరోలా ఉంది. కుక్క అడ్డురావడంతో తప్పించబోయి చెట్టును ఢీకొట్టినట్లు భర్త ప్రవీణ్ చెప్తున్నారు.

# మరోమారు రాజాసింగ్‌కు బెదరింపు కాల్స్

**చంపేస్తామంటూ వరుస ఫోన్ బెదిరింపులు**

**ఫోన్‌కాల్స్‌పై మరోమారు పోలీసులకు ఫిర్యాదు**

హైదరాబాద్,నినాదం:



తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు .. ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని.. అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని.. రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి .. నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్విట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని.. పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడిరచారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని.. ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలన్నారు.

# ఢిల్లీ తాగునీటి కష్టాలు

## నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా ఢల్లీ సర్కార్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, నినాదం:

దేశ రాజధాని ఢల్లీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజాగా బుధవారం అత్యంత స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 52.3 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఢల్లీ అగ్నిగుండలా మారింది. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ఇదొక పెద్ద సమస్యగా ఉంటే.. తాజాగా మరో కొత్త సమస్య హస్తినను వెంటాడుతోంది. తాగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి దాకా బెంగళూరు నీటి సమస్యతో చాలా ఇక్కట్లు పడిరది. ఇప్పుడు ఢల్లీవంతు వచ్చింది. ప్రజలు కనీస అవసరాలకు నీళ్లు లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢల్లీసర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజులుగా నీటికొరత వేధిస్తుండటంతో ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది.నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్ ఫ్లో కావడం, వాడుక నీటిని నిర్మాణ, వాణిజ్య పరమైన అవసరాల కోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి అతిషి ఆదేశించారు. ఇందుకోసం ఢల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి బృందాలను రంగంలోకి దించేలా చర్యలు చేపట్టాలని ఢల్లీ జల్‌బోర్డు సీఈవోకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ కుట్రతో తాగునీటి కష్టాలు వచ్చాయని ఢల్లీపోలింగ్‌కు ముందు మంత్రి అతిషి ఆరోపించారు. హర్యానా సర్కార్‌తో కుట్ర పన్ని తాగునీటి కష్టాలు కేంద్రం రప్పించిందని ఆమె పేర్కొన్నారు. ఇక హర్యానా నుంచి తమకు రావాల్సిన నీటి వాటా కోసం ఆప్ సర్కార్ పోట్లాడుతుందని మంత్రి తాజాగా వెల్లడించారు.

**ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియస్‌గా ఉష్ణోగ్రతలు**

భానుడి ఉగ్రరూపం కొనసాగుతోంది. సూర్యతాపానికి దేశ రాజధాని నగరం దిల్లీ వాసులు అల్లాడిపోతున్నారు. దిల్లీలో బుధవారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దిల్లీలో గతంలో ఎన్నడూలేనంతగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడిరచారు. ఇప్పటివరకు నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికమని తెలిపారు. మంగళవారం నార్త్ వెస్ట్ దిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాగా.. ఆ మరుసటిరోజే ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఇదిలాఉండగా.. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఎక్కువగా ఏసీలు వినియోగించడంతో దిల్లీలో విద్యుత్ డిమాండు 8,302 మెగా వాట్‌లకు చేరినట్లు అధికారులు వెల్లడిరచారు. ఇంత భారీ డిమాండ్ ఉండటం కూడా ఇదే అత్యధికమని పేర్కొన్నారు.

## భానుడి ఉగ్రరూపం



దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలావుంటే ఢల్లీలోని మధు విహార్ ప్రాంతంలోని పార్కింగ్ స్థలంలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చెలరేగడంతో పార్కింగ్‌లో పార్క్ చేసిన 17 వాహనాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే తొమ్మిది అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి గంట వ్యవధిలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం కేసు దర్యాప్తు చేస్తున్నారు. తూర్పు ఢల్లీలోని మండవాలి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి 1 గంట ప్రాంతంలో వాహనాల పార్కింగ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పార్కింగ్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల కారణంగా ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది. ఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే మండు వేసవి కారణంగానే ఇలా జరిగివుంటుందని అనుమానిస్తున్నారు.

# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై పెదవి విప్పాల్సిన సమయమిదే!

ఎన్నికల అంకం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిష్కరించే దిశగా అన్ని పార్టీలు ఆలోచించాలి. ఓ రెండేళ్లపాటు రాజకీయాలను పక్కన పెట్టి వళ్లు వంచి పనిచేయాలి. అన్ని పార్టీలు ఇది అలవాటు చేసుకోవాలి. అప్పుడే దేశానికి మేలు చేసినవారు అవుతారు. అలాకాకుండా ఇంకా తమ రాజకీయాలను ప్రయోగిస్తూ పోతే ప్రజలు కూడా సమయం కోసం వేచిచూస్తారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి, అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయాలి. ఈ క్రమంలో ఎవరు ఏ పార్టీలోకి మారినా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజలు కేవలం పాలనా తీరును మాత్రమే చూస్తున్నారు. తాయిలాలకు కూడా లొంగడం లేదు.తాయిలాలు ఇచ్చి..అభివృద్ధిని పక్కన పెట్టిన నేతలను దూరం పెడుతున్నారు. అలాగే ప్రజల సమస్యలు, ధరలు, పన్నులు తదితర అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచారంగా మారాయి. పరస్పర విమర్శలు ఎన్ని చేసుకున్నా..ప్రజల్లో ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఓట్లు పడివుంటాయి. జూన్1తో ఏడోదశ పోలింగ్ ముగుస్తుంది. అనంతరం 4న ఓట్ల లెక్కింపు జరిగి..మధ్యాహ్నానికి ఎవరు విజేతలో తేలనుంది. అయితే ప్రధానంగా అధికార బిజెపి ఎక్కడా తన ప్రచారంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం వంటి సమస్యలను ప్రసతావించలేదు. రాముడిని సెంటిమెంటుగా వాడుకుంది. పాక్‌ను వాడుకుంది. పుస్తెమట్టెలను వాడుకుంది. కాంగ్రెస కూటమి బలహీనతలను ప్రచారంలో పెద్దవిగా చేసి చూపింది. కాంగ్రెస్ మాత్రం నిరుద్యోగం, ధరలు, రాజ్యాంగం, ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అయితే ఈ అంశాల ప్రభావం ఎలా ఉందన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజకీయ నేతలు అటుఇటుగా మారినా ప్రజలు పట్టించుకోలేదు. పరస్పరం తిట్టిపోసుకున్నా పట్టించుకోలేదరే చెప్పాలి. అలాగే ప్రధానంగా ప్రజల సమస్యలను ఏ పార్టీ కూడా పెద్దగా ప్రచారం చేయలేదు. అందుకే రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ఇక తెలంగాణను తీసుకుంటే ..కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఓట్లు కొల్లగొట్టేం దుకు ఎవరు పార్టీలు మారినా పట్టించుకోలేదు. ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా రాజకీయ ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. అధికారంలో ఉండగా బిఆర్ఎస్ ఇలాగే వ్యవహరించింది. ప్రజలను పట్టించుకోలేదు. కేవలం కుటుంబ సంక్షేమమే పాలనగా చూసింది. ఇప్పుడు గగ్గోలు పెట్టినా ఆ పార్టీ గురించి ప్రజలు పట్టించు కోవడం లేదు. ఆదిలాబాద్‌లో పత్తిరైతులపై లాఠీ ఛార్జిని ఖండిరచిన బిఆర్ఎస్ నేతలు..గతంలో అసలు నడ్డీనే విరిచారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో రైతుల ఉసురు తీసారు. భూములను గుంజుకున్నారు. లాఠీ ఛార్జీలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. జైళ్లలో పడేశారు. ఖమ్మం జిల్లాలో కాల్పులు జరిపారు. మద్దతు ధరలు ఇవ్వలేదు. సకాలంలో గింజలు కొనలేదు. ఇవన్నీ మరచిన బిఆర్ఎస్ నేతలు చిలకపలుకులు పలుకుతున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలపై కపటప్రేమను ఒలకబోసారు. ఇవన్నీ అనుభవించిన ప్రజలు బిఆర్ఎస్ అనే పార్టీని, కెసిఆర్ అనే నాయకుడిని ఇంకా నమ్ముతారని అనుకుంటే పొరపాటే. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ బాటలోనే బిజెపి కూడా విమర్శలు చేస్తోంది. అంతే తప్ప న ఇర్మానాత్మక సహకారం ఇవ్వడం లేదు. విపక్షం అంటే విమర్శించడమే ఇక్కడి బిజెపి నేతలు నేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తెలంగాణ అంటే కెసిఆర్..కెసిఆర్ అంటే తెలంగాణ అని బిల్డప్ ఇచ్చారు. అందుకే బిఆర్ఎస్, బిజెపిలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించడం లేదు. కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందించడం లేదు. బిజెపి విమర్శల వెనక రాజకీయం ఉందా..రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్నది ప్రజలు బాగా ఆలోచిస్తూనే ఉంటారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా కేంద్రం ఆధీనంలో ఉంచుకోవడం విషయంలో బిజెపి ఆడుతున్న రాజకీయాలు అంతాఇంతాకాదు. ఇక్కడున్న బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌లకు రాజకీయం తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టడం లేదు. వివిధ సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యగా మారిందని గుర్తించలేక పోయారు. ఇకపోతే బిజెపి నేలవిడిచి సాము చేస్తోంది. బిఆర్ఎస్ అలా చేసే చతికిల పడిరది. 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్న నినాదం తరవాత కాంగ్రెస్ బాగానే పుంజుకుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం సాధించింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్నది ప్రజల్లోంచిరావాలి. ప్రజలు మూకుమ్మడిగా బిజెపి మాత్రమే దేశానికి అవసరమని గుర్తించాలి. అలా జరగనప్పుడు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యం కాకపోవచ్చు. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో మోడీ ద్వయం కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న నేతలు కావచ్చు..ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చామా లేదా అన్నది చెప్పాలి. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను రాష్ట్రాల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. మరోమారు అధికారంలోకి వస్తే ఈ సమస్యలను పరిష్కరించాలని సూచించాలి. ఎదురుపడి మాట్లాడే ధైర్యం లేకుంటా వినతిపత్రం రూపంలో అందచేయాలి. అలా చేయలేని నాడు నేతలుగా ఉండడం తగదు.

# కార్పోరేట్ స్కూళ్ల దోపిడీకి కళ్లెం వేసేదెవరు

### ధనార్జనే ధ్యేయంగా ఫీజుల వసూళ్లు చోద్యం చూస్తున్న ప్రభుత్వాధికారులు



హైదరాబాద్, నినాదం: జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. అకడమిక్ కేలండర్‌ను ఇటీవలే ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ మాత్రం చేయడం లేదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి కార్పోరేట్ స్కూళ్ల నుంచి వాటాలు ముట్టేవని, అందువల్ల ఫీజులను తగ్గించలేకపోయారు. అలాగే కార్పోరేట్ స్కూళ్లి తమ ఇష్టానుసారం ఫీజులను నిర్ణయిస్తున్నాయి. విధిలేక కొందరు తల్లిదండ్రలుఉ చెమటోడ్చి పిల్లల చదువల కోసం వెచ్చిస్తున్నారు. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకుంటుందా లేదా అన్నది మరో పక్షం రోజుల్లో తేలనుంది. ఇప్పటికే వచ్చే ఏడాదికి సంబంధించి అడ్మిషన్ల వ్యవహారం పూర్తయ్యింది. ప్రైవేట్ స్కూళ్లు యధావిధిగా వసూళ్లకు తెగబడ్డాయి. వివిధ రకాల ఫీజులు, తదితరాలతో తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో వీరి దృష్టి అంతా వసూళ్ల పైనే ఉంది. విద్యార్థులు, టీచర్లపై వారికి దృష్టి ఉండడం లేదు. టీచర్లకు సకాలంలో జీతాలు ఇవ్వాలన్న లక్ష్యం పక్కకు పోయింది. కరోనా కాలంలో తామే దివాళా తీసామని ఏడుపు మొఖాలు పెడుతున్నాయి. ఫీజలును పెంచేసి డబ్బులు లాగేయాలన్న లక్ష్యంతో కార్పోరేట్ స్కూళ్లు తల్లిదండ్రులను వేధించడం అలవాటుగా చేసుకున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ డబ్బు కోసం విద్యావ్యాపారాన్ని నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు. తమ ఫీజులను రాబట్టుకనే క్రమంలో వారు ఎంత కఠినానికైనా దిగజారుతున్నారు. అంతా మీ పిల్లల కోసమే అని చెప్పి పరోక్షంగా తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో ఫీజుల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం రంగంలోకి దిగాలి. ఇబ్బడిముబ్బడిగా లక్షల్లో పెంచేసిన ఫీజులను నియంత్రించాలి. అదే క్రమంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు చదువును కొనే దుస్థితి నుంచి బయటపడేలా చేయాలి. సామాన్యులకు చదవును దగ్గర చేసేందుకు ఎంతయినా ఖర్చు చేయాలి. అప్పుడే విద్యారగం పటిష్టం కాగలదు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గగలదు. లేకుంటే విద్య కోసం పేదలు సైతం లక్షల్లో ఖర్చు చేసేందుకు అప్పుల బారిన పడుతున్నారు. కార్పోరేట్ స్కూళ్ ఫీజు దోపిడీలను అరికట్టాలి. నిర్ణీత ఫీజులు ఉండేలా చూడాలి. అందుకు తెలుగు రాష్ట్రాల్లో గట్టి కృషి జరగాలి. గతంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్క లేదు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇంతటి ఉదాత్తమైన పథకం ఎందుకనో ముందుకు సాగడం లేదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుందని తెలిసినా దాని గురించి పట్టించుకోవడం లేదు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు సర్కార్ స్కూళ్లోనే లభించాలి. గతంలో బాగా పనిచేసిన ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేయకుండా ముందస్తు చర్యలకు దిగాలి. ప్రముఖులు లేదా నిపుణుల సలహాలతో ముందుకు సాగాలి. సామాన్యులకు విద్యను చేరువచేసే లక్ష్యంతో అనేక విధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలన్నీ పూర్తిగా మార్చేందుకు పక్కాగా కార్యక్రమం అమలు చేయాలి. నిధుల కేటాయింపులో విద్యావైద్య రంగాలకు పెద్దపీట వేయాలి. ప్రతి పిల్లాడిని చదివించడమే కాదు.. వారు భావితరంతో పోటీ పడాలన్న లక్ష్యం మేరకు ముందుకు సాగేలా చేయాలి. వీటన్నింటితో పాటు తెలుగును తప్పనిసరి స్జబెక్టుగా చేయాలి.. దీంతో కార్పోరేట్ స్కూళ్ల ఫీజు దోపిడీకి కళ్లెం పడనుంది. వేలకోట్లు ప్రజల నుంచి పీలుస్తున్న విద్యాసంస్థలకు ముకుతాడు పడనుంది. ప్రభుత్వమే నాణ్యమైన విద్యను, ఇంగ్లీష్ మీడియాన్ని ప్రకటించి ముందుకు సాగితే విద్యారంగంలో విప్లవం రాకమానదు.

# క్రీడారంగానికి ప్రోత్సాహం పెరగాలి

### మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి



నిజామాబాద్: క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావి క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలవలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. హైదరాబాద, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు.

అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. నిజామబాద్ నుంచి సౌమ్య ఫుట్‌బాల్‌కు ఎన్నిక కావడం ఆనందించదగ్గ విషయం.

అలాగే మాలావత్ పూర్ణ అంతర్జాతీయంగా పర్వతారోహకులుగా పేఎన్నిక గనడం స్ఫూర్తిదాయకం. ఇలాంటి వారికి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా దోహదపడిరది. క్రీడా రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించడం ద్వారా వారిలో ప్రోత్సాహాన్ని నింపాలి. దొంగ సర్టిఫికెట్లకు అవకాశం లేకుండా నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి.విద్యా ఉద్యోగాల్లో క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్లను వర్తింప చేస్తే మరింత మంచి ఫలితాన్ని రాబట్టగలం. ఇది క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని విద్యారంగ నిపుణులు సైతం అభినందిస్తున్నారు. ఇది ఓ రకంగా క్రీడాకారులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా చూడాలి. దీంతో తమకు ఉద్యోగాలు దక్కగలవన్న భరోసా వారిలో ఏర్పడుతుంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత పలు సందర్భాల్లో క్రీడారంగ రిజర్వేషన్లపై అనేక విజ్ఞప్తులు వచ్చాయి. ఇలా అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి.

# కేరళలోకి నైరుతి ఆగమనం..

### నాలుగైదు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరణ

న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రాల్లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించగా.. ఉత్తరాది రాష్ట్రాలను మండుటెండలు వణికిస్తున్నాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ చల్లటి వార్త చెప్పింది. మరికొద్దిగంటల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయని వెల్లడిరచింది. అంచనా వేసిన సమయానికంటే ముందే నైరుతి వస్తుండటంతో ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేరళను నైరుతి తాకిన నాలుగైదు రోజుల్లోనే ఏపీ, తెలంగాణకు కూడా విస్తరిస్తాయని వాతావరణ నిపుణులు వెల్లడిరచారు. నైరుతి రాకతో అగ్నిగోళంలా మండుతున్న రాష్ట్రాలు చల్లబడనున్నాయి. నైరుతి రుతుపవన కాలంలో వర్షాలు దంచి కొట్టనున్నాయని పేర్కొన్నారు. గతేడాది రుతుపవనాలు అంచనా వేసిన సమయానికంటే ఆలస్యంగా వచ్చాయని, ఇప్పుడు మాత్రం రుతుపవనాల వ్యాప్తికి వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పారు. కాగా.. ఉపరితల ద్రోణి, అల్పపీడనం ప్రభావంతో వారంరోజులుగా అక్కడక్కడా అడపాదడపా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఇప్పుడు అంచనా వేసిన సమయానికి రుతుపవనాలు తీరాన్ని తాకి వర్షాలు పడితే.. వ్యవసాయ పనులను కూడా ప్రారంభించవచ్చని రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

# పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### లోయలో పడిన బస్సు

### 28 మంది మృతి, 22 మంది తీవ్ర గాయాలు

బలూచిస్థాన్ ప్రావిన్స్: పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు లోయలో పడిన ఘటనలో 28 మంది మృతి చెందగా, మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందినవారి దేహాలు అక్కడే పడి ఉన్నాయి. బలూచిస్థాన్ ప్రావిన్స్ వద్ద భారీ లోయలో పడిపోయింది బస్సు. టుర్బాట్ నుంచి క్వెట్టాకు బస్సు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. వేగంగా వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని అంచనా వేస్తున్నారు అధికారులు. చనిపోయినవారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహాలను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బస్సు అతి వేగంగా వెళ్తున్న సమయంలో టైరు పంక్చర్ కావడంతో ఘటన జరిగిందని ప్రయాణికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి..పాత్రధారి కెసిఆర్

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు

జగిత్యాల: ట్యాపింగ్‌లో ప్రధాన బాధ్యుడు కేసీఆరేనని మాజీ సీఎం కేసీఆర్ పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇందులో ప్రధాన సూత్రధాని, దోషి కూడా కెసిఆర్ అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ స్వయంకృపారాధం వల్లే అధికారం కోల్పోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐ విచారణ చేపట్టాలని కోరారు. దేశంలో ప్రధాని మోదీ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసే బీజేపీని ఓడిరచాలని పిలుపునిచ్చారు. గతంలో ఆంధ్రా సినిమాలకు పన్ను మినహాయింపు ఇచ్చిన బీఆర్ఎస్.. ఇప్పుడు రాష్ట్రగీతాన్ని కీరవాణితో పాడిరచడాన్ని తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు జీవన్ రెడ్డి. అన్ని వర్గాల్లో ఆర్థిక వెనుకబడిన వారికి ఇచా రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు.

(ఆధ్యాత్మిక చింతన )

# ఆధ్యాత్మిక చింతనా కేంద్రం..ముచ్చింతల్ !

హైదరాబాద్ సమిాపంలోని ముచ్చింతల్ శ్రీరామ్‌నగర్ ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా, అంతకు మించిన పర్యాటక కేంద్రంగా నిలుస్తోంది. భారీ రామానుజ విగ్రహం నెలకొల్పిన తరవాత ఇప్పుడక్కడ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ముచ్చింతల్ ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్కడికి వెళ్లిన వారు అనుభూతి పొందుతున్నారు. గుళ్లోని దేవుణ్ణి కనీసం కళ్లారా చూసే భాగ్యానికైనా నోచుకోని జనానికి తిరుమంత్రాన్నిచ్చి ఆ దేవుణ్ణే ఆర్తుల చెంతకు రప్పించారు. రామానుజులు ఎంత ఘనుడు కాకపోతే శంఖు చక్రాలు తీర్చి ఆ దేవాదిదేవుడికే ఆచార్యుడవుతారు!? మన విూదెంత వాత్సల్యం లేకపోతే అంతటి ఘనగురుడు ఇవాళ తేజోవిలసిత స్వర్ణ దేహంతో మన మధ్య ఆవిష్కృడౌతాడు..!?ఆనాడెప్పుడో తిరుమలవాసుడికి ఆచార్యుడిగా మారిన దివ్యదృశ్యం ఈనాడు సమతాస్థలిలో ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతి కలిగింది... దివ్యదేశాల్లో ఒకటైన తిరుమల ఆలయాన్ని, అందులో శ్రీనివాసుడి దివ్యమూర్తిని శ్రీరామ్‌నగర్‌లో చిన్నజీయరు ప్రాణప్రతిష్ఠ కారణంగా ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతోంది. విశ్వరూపంలాంటి పంచలోహాకృతి రామానుజుల బాహ్య శరీరమైతే అంతర్భాగంలో ఒదిగిన స్వర్ణమూర్తి వారి ఆత్మ స్వరూపమేమో! దివ్యదేశ సముదాయంలోని 108 దేవమూర్తుల కైంకర్యాలన్నీ పర్యవేక్షించేం దుకే అలా కొలువైనట్టున్నారు... వెయ్యేళ్ల నాడు దైవారాధనా వ్యవస్థంతా వారు నిర్దేశిరచిందే కదా..! మొత్తానికి పర్యాటకుల పెరిగారు. ఈ ప్రాంతం ప్రాశస్త్యం పెరుగుతోంది. ఇక సౌకర్యాలు కల్పిస్తే మరింతగా రాణిస్తుంది.



## కుక్కల బెడద నుంచి వికారాబాద్ ప్రజలను కాపాడండి

### -బిఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి రాజేందర్ గౌడ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 నినాదం న్యూస్:** ఈరోజు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ గౌడ్ బుధవారం నాడు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడవలసిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలో కుక్కల వల్ల ప్రజలు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాత్రి సమయంలో కుక్కలతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని, చిన్నపిల్లలు బయటికి వెళితే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో చూస్తున్నామని, గత ఆరు నెలలుగా ఎన్నోమార్లు వినతి పత్రాలు మరియు ర్యాలీలు చేసి, ఎవరికి సమస్య వివరించిన ఎలాంటి ప్రయోజనం లేదని, ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోవడం ఏంటని కుక్కల బెడదపై ఎటువంటి చర్యలు తీసుకుపోవడం పట్ల అసహనం వ్యక్తం చేయడం జరిగింది కాబట్టి ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజులలో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రాస్తారోకలు నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేపడతానని చెప్పడం జరిగింది.

## దాడి చేసిన కానిస్టేబుల్, ఎస్సై పైన చర్యలు తీసుకోవాలి

### -మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించిన బాధితుడు పి.శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 నినాదం న్యూస్:** తాండూర్ ఫిర్యాదు చేయడానికి తాండూర్ స్థానిక పోలీస్ స్టేషన్కు వచ్చిన పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ పై తేదీ: 23/05/2024 నాడు కానిస్టేబుల్ సత్తార్ దాడి చేసిన సంఘటనపై దానికి వత్తాసు పలికిన ఎస్సై కాశీనాథ్ పై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని, సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా దాటివేసి ప్రయత్నాలు చేస్తున్నరు తెలియజేయడం జరిగింది. ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని పేర్కొనడం జరిగింది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమే కదా మరి ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలియజేయడం జరిగింది. అందుకే తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి గీతా మహేందర్, పీడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మరియు జిల్లా సభ్యులు జైపాల్, సురేష్, అశోక్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



**కాప్రా, మే 29(నినాదం న్యూస్):** కాప్రా డివిజన్ సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కొత్త కమిటీ సభ్యులు ఈ రొజు గౌరవ ఎమ్మెల్యే గారిని ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై చర్చించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షురాలు రజిత, కిరణ్, తదితరులు పాల్గొన్నారు .

## పేదప్రజల మరుగుదొడ్లు కూల్చడం అన్యాయం

### - సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, మే 29 (నినాదం న్యూస్):** దుండిగల్ మున్సిపాలిటీ 5 వ వార్డులో గత 30 సంవత్సరాల క్రితం పేద ప్రజల సౌకర్యార్థం కట్టిన మరుగుదొడ్లను అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో కూల్చడం అన్యాయమని సీపీఐ నాయకులు బుధవారం కూల్చిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ డ్రైనేజీ,రోడ్డు వేసినప్పుడు లేని ఇబ్బంది అధికారులు హడావిడిగా ఇరుకు రోడ్లని చెప్పి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేయ్యడం దారుణమని దీని వెనుకాల స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్ ప్రోద్బలం ఉన్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు కూల్చివేసిన స్థలాని పరిశీలించిన అనంతరం మునిసిపల్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ స్థానికులే మాట్లాడి కూల్చివేసుకున్నారని మాకు సంబంధం లేదు అనే విదంగా మాట్లాడారని,సీపీఐ నాయకులు అదే వీధిలో ఇంకా ఇరుకుగా ఉన్న రోడ్ల పై ఉన్న నిర్మాణాలను ఎందుకు కూర్చోలేదని ప్రశ్నించారు. వెంటనే స్థానిక పేద ప్రజానికి న్యాయం చెయ్యాలని లేకపోతే బాద్యుల పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు,సీపీఐ నాయకులు ప్రభాకర్,శాఖ కార్యదర్శి భిక్షపతి పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే రైతులకు అధిక పంట దిగుబడులు

- నకిలీ విత్తనాలను అమ్మితే కఠినమైన చర్యలు తప్పవు
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 నినాదం న్యూస్:** జిల్లాలో రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశం హాలు నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతు జిల్లా లో వానాకాలం నకిలీ విత్తనాలు కొని రైతులు నష్ట పోకుండా వ్యవసాయ అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, సీడ్ పత్తి విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని, అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకో వాలో వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్ పి కోటి రెడ్డి మాట్లాడుతూ రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి విత్తనాల కొనుగోలు పై రైతులకు పూర్తి అవగాహనా కల్పించాలని,టాస్క్ ఫోర్స్ టీముల సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. రైతులా దగ్గరకు వెళ్లి ఏ కంపెనీ విత్తనాలు కొన్నారని వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఎన్ఫోర్సు మెంట్ ప్రోగ్రామ్స్ జరగాలన్నారు. చెక్ పోస్టల దగ్గర చెకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖా సమన్వయము తో పని చేయాలనీ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఆర్డిఓ లు వాసు చంద్ర, శ్రీనివాస్ ,ఏడిఏ లు, ఏఓ లు, పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి నర్సింగ్ హెూమ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 నినాదం న్యూస్:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ నేడు వికారాబాద్ పట్టణం లోని గాయత్రి నర్సింగ్ హెూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలలో నర్సింగ్ హెూమ్ లో జరిగే ప్రసవాలు అన్ని కూడ సీజేరియన్ ప్రసవాలు జరిగినట్లుగా గుర్తించడం జరిగింది మరియు పేషెంట్ కేసు షీట్స్ కూడా అసంపూర్తిగా నమోదు చేసినట్లు గుర్తించడం జరిగింది. ఆసుపత్రి యాజమాన్యానికి, సీజీరియన్ ప్రసవం చేయడానికి గల కారణాలు కేసు షీట్ లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించడం జరిగింది మరియు ఆసుపత్రిలో జరిగిన ప్రసవాలు అన్ని కూడా సీజీరియన్ ప్రసవాలు కావడానికి గల కారణాలు తెలియ చేయాల్సిందిగా ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా జిల్లా పరిధిలోని గైనకాలజిస్ట్ లు అందరు కూడా ఖచ్చితంగా సాధారణ ప్రసవాలు జరిగే విదంగా జాగ్రత్త వహించాలి సీజీరియన్ ప్రసవాలను ప్రోత్సాహించకూడదు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే సీజీరియన్ ప్రసవాలు చేయాలి మరియు పేషెంట్ కేసు షీట్ లో పూర్వ మరియు ప్రస్తుత గర్భస్థ చరిత్ర, అలాగే ఆపరేషన్ థియేటర్ నోట్స్, చికిత్స మరియు డిశ్చార్జ్ సమ్మరీ కచ్చితంగా నమోదు చేయాలి. ఇండికేషన్స్ ఉన్నప్పుడు మాత్రమే సీజీరియన్ ఆపరేషన్లు చేయాలి. అనవసరంగా సీజీరియన్ ప్రసవాలు చేయకూడదు. Clinical establishment act -2010 ప్రకారం C-sectionనిబంధనలు ఉల్లంఘించిన గైనకాలజిస్టులు మరియు ఆసుపత్రియజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు మరియు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో అధికారులు సాయి బాబా మరియు శ్రీనివాసులు డిప్యూటీ మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు

## ఎల్‌హెచ్‌పియస్ పోరాట ఫలితమే కళాశాలల ఏర్పాటు



**కోడంగల్ మే 29 నినాదం న్యూస్:** లంబాడ హక్కుల పోరాట సమితి రాజీలేని పోరాట ఫలితమే కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్, దౌల్తాబాద్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్య నాయక్ అన్నారు. బుధవారం కోడంగల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొంరాస్ పేట్, దౌల్తాబాద్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గత పదేళ్ళుగా, నియోజకవర్గ వ్యాప్తంగా నిరాహారదీక్ష,రాస్తారోకో, ధర్నా,అధికారులకు వినతి పత్రాలు సమర్పించడం వంటి అనేక రకాల పోరాటాలు చేశామని, ఆ పోరాట ఫలితమే నేడు బొంరాస్ పేట్, దౌల్తాబాద్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ఏర్పాటు తో ఎంతో మంది మారుమూల ప్రాంతాల విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన జరగాలని, అందుకు సంబంధించిన సబ్జెక్టుల వారిగా పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలని, సైన్సు విద్యార్థులకు ల్యాబ్ పరికరాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు కు చొరవ తీసుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కోడంగల్ ప్రాంత అభివృద్ధి కి ముఖ్యమంత్రి మరింత శ్రద్ధ చూపాలని, కోడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు నడిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం



**కోడంగల్ మే 29 నినాదం న్యూస్:** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం లో నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభమైందని, విద్యార్థులు ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బొంరాస్ పేట్ మండలం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్ ఈసి గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు తమకు నచ్చిన గ్రూపులో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,మరియు ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్ షిప్ లు అందిస్తుందని, ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బొంరాస్ పేట్ మండల విద్యాధికారి రాంరెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీదేవి, చౌదర్ పల్లి క్లస్టర్ హెడ్మాస్టర్ శ్రీహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్టివాను ఢీ కొట్టిన చెత్త లారీ

### -ఇద్దరికీ తీవ్ర గాయాలు





**జవహర్ నగర్ మే: 29 (నినాదం న్యూస్ ):** మున్సిపల్ కోర్పొరేషన్ పరిధిలో డంపింగ్ యార్డ్ మల్కారం రోడ్డు లో ప్రమాదం జరిగింది పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నందు బిల్ కలెక్టర్ గా ఉద్యోగం చేస్తున్న రవి ,తండ్రి నాగేశ్వరరావు, వయసు 41 నివాసము బాలాజీ నగర్ మరియు ఎన్. నరేష్, తండ్రి నరేందర్ ,వయసు 33 ,నివాసము బాలాజీ నగర్ ఇద్దరు కలిసి వారి యాక్టివా బైక్ పైన కలెక్టర్ ఆఫీస్ నుండి విధి నిర్వహణలో జవహర్ నగర్ మున్సిపల్ ఆఫీస్ కి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో మల్కారం చౌరస్తా వద్ద మలుపు తిరగగానే ముందు వెళ్తున్న వీరి టూ వీలర్ సడెన్ బ్రేక్ వేయగా వెనుక ఉన్న టిప్పర్ లారీ టీఎస్ 08 యు ఈ 7048 నడుపుతున్న వ్యక్తి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి ముందు వెళ్తున్న వీరి యాక్టివా బండిని ఢీకొట్టడంతో నరేష్ కు తల, నోటికి రక్త గాయాలవగా, రవికి కుడి చేయి భుజం వరకు పూర్తిగా తెగి పోయి పక్క ఎముకలకు తీవ్ర గాయాలవడం జరిగింది వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో వచ్చి శ్రీకర్ హాస్పిటల్ కు పంపించగా అక్కడి నుంచి రవిని మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు .పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేస్తున్నామన్నారు.

## రోడ్డు పనులు పూర్తి చేయాలి.. మౌలిక వసతులు కల్పించాలి





**కుత్బుల్లాపూర్, మే 29 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట వాసులు తమ రోడ్డు పనులు పూర్తిచేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ప్లే కార్డ్స్ చేత పట్టుకొని మెరుపు ధర్నా చేపట్టారు. ట్రాఫిక్ సమస్య తో నరకయాతన పడుతున్నాం అంటూ దుండిగల్ మున్సిపాలిటి మల్లంపేట్ గ్రామ చుట్టు ప్రక్కల కాలనీల వాసులు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డ ఎక్కారు. మల్లంపేట రింగ్ రోడ్, బాచుపల్లి చౌరస్తా రోడ్డు వరకు రోడ్డు విస్తరణ లేక పోవడం రోజు ట్రాఫిక్ స్థంభించి పోతుంది. గంటల తరబడి రోడ్డు పై నిలబడి ఉండాల్సి వస్తుందని, గ్రామంలో రోడ్డు గుంతలు పడి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న వారే కరువయ్యారని కాలనీ వాసులు వాపోతున్నారు.. ఇక్కడ ఎక్కువగా ఐటి ఉద్యోగులు నివసిస్తున్నారు వారు హైటెక్ సిటీకి వెళ్లడానికి ఇదే ప్రదాన రహదారి. తీవ్రమైన ట్రాఫిక్ తో సమయానికి ఉద్యోగాలకు చేరుకోలేకపోతున్నామని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని అందుకే రోడ్డెక్కాల్సి వచ్చించిదని వారు వాపోతున్నారు. రోడ్డు పై కంకర పోసి మూడు నెలలవుతున్నా నిర్మాణం చేయడం లేదని దీంతో తీవ్రమైన దుమ్ము తో అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం లో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక రోడ్డు పై వెల్తున్న వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. వెంటనే మా సమస్యలను తీర్చాలని రోడ్డు నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# పలు సమస్యలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి

- వినతి పత్రంను అందజేసిన భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కాప్రా, మే 29(నినాదం న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి బుధవారం భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జిహెచ్ఎంసి వారు హెచ్ఎండిఏ లేఔట్ లో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తూ కనీసం రోడ్లు, పరిసర ప్రాంతాలు శుభ్రపరిచే పరిస్థితి లేదు లేఅవుట్ మొత్తం చెత్తతో నిండిపోయిందని, లేఔట్ లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ, డ్రైనేజ్ అవుట్ లెట్ కనెక్షన్ లేకపోవడంతో ఎక్కడకక్కడ మ్యాన్ హెూల్స్ పొంగిపొర్లుతున్నాయి. అదేవిధంగా లేఔట్ లో ఏ రోడ్ లో చూసిన స్ట్రీట్ లైట్స్ వెలిగే పరిస్థితి లేదని, రాత్రిపూట ఇళ్లల్లో దొంగలు పడటం అదేవిధంగా రోడ్లపై అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన, అదేవిధంగా వర్షాలు పడుతున్నప్పుడు స్ట్రామ్ వాటర్ 80 ఫీట్ల రోడ్లపై పొంగి పొర్లుతున్న జిహెచ్ఎంసి వారు కానీ, వాటర్ వర్క్స్ వారు కానీ సమస్యను పరిష్కరించే పరిస్థితి లేదని, వీటితోపాటు ఇల్లు నిర్మించుకున్న భగాయత్ వాసులు కొత్తగా హౌస్ నెంబర్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి భగాయత్ పేరుతో కాకుండా చుట్టుపక్కల ఉండే కాలనీలా పేర్లతో అడ్రస్ లు ఇవ్వడం జరుగుతుంది. హెచ్ఎండిఏ వారు 433 ఎకరాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లేఅవుట్ కి భగయత్ పేరు కాకుండా చుట్టుపక్కల కాలనీల పేర్లు రావడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమస్యలన్నిటిని హెచ్ఎండిఏ వారి దృష్టికి తీసుకువెళ్తే వారు మా దగ్గర సంబంధిత సిబ్బంది, లేదు కావున జిహెచ్ఎంసి వారి దగ్గరికి వెళ్ళమంటారు. జిహెచ్ఎంసి వారి దృష్టికి తీసుకువెళ్తే వారు మాకు సంబంధం లేదు, హెచ్ఎండిఏ వారు మాకు ఇంకా ఫైల్ అందజేయలేదని చెప్తు కాలయాపన చేస్తున్నారు. కానీ జిహెచ్ఎంసి వారు టాక్స్ వసూలు చేసే దానిపై పెట్టిన శ్రద్ధ సమస్యలు తీర్చే ప్రయత్నంలో పెట్టడం లేదని భగయత్ వాసులు వాపోతున్నారు. అటు హెచ్ఎండిఏ వారు ఇటు జిహెచ్ఎంసి వారికి మధ్యలో భగయత్ వాసులు అనేక తీరని సమస్యలతో నలిగిపోతున్నారు. కావున ఈ సమస్యలన్నిటిని ఎమ్మెల్యే కు వినతి పత్రం ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, కమిటీ సభ్యులు గోనె అర్జున్ రెడ్డి, ఒక్కంటి శ్రీనివాసరావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, పిల్లి నాగరాజు, నవీన్, సురేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, శోభ, రవళి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి : వ్యకా సంఘం



**ఖమ్మం ప్రతినిధి చింతకాని మే 29 (నినాదం న్యూస్):**
చింతకాని మండలం బొప్పారం గ్రామంలో బుదవారం ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారిని సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానికిరాములు మాట్లాడుతూ ఉపాదిహమి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని,ఉపాధి హామీ కార్మికుల రోజువారీ కూలీ 600 రూపాయలు పెంచాలని , వారి పని దినాలు 200 రోజులు కల్పించాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పినపాకలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట



**మణుగూరు మే 29( నినాదం న్యూస్) :**
పినపాక గ్రామంలో సుదీర్ఘకాలం తర్వాత బుధవారం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించారు. సుమారు 50 ఏళ్ల క్రితం దేవాలయాన్ని నిర్మించిన గ్రామ పుర ప్రముఖులు ఈరోజు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం చేయడం గ్రామస్తులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ముత్యాలమ్మ లక్ష్మీ అమ్మవారి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించి ధ్వజస్తంబాన్ని ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోకి ఎటువంటి వాహనాలు గాని ఇతర వ్యక్తులు గాని రాకుండా రెండు వైపులా ట్రాఫిక్ ను నిలిపివేసి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు పురుషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు గ్రామంలో వేకు జామినే పుణ్య స్థానాలు ఆచరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లాపాపలతో కుటుంబ సభ్యులు అంతా పాల్గొని ఈ బొడ్రా ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బొడ్రా ప్రతిష్ట కార్యక్రమంలో పినపాక గ్రామ సర్పంచ్ గొగ్గలి నాగేశ్వరావు వార్డ్ మెంబర్లు రాజకీయ నాయకుడు ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :**
జిల్లాలో అన్ని పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. బుధవారం కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖనిలో గల బుక్స్ గోడౌన్ కలెక్టర్ పరిశీలించి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకి రావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని, ఈరోజు నుంచి అన్ని మండల కేంద్రాలకు పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్, యస్కె. సైదులు, మండల విద్యాధికారి జుంకీలాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి : జిఎం



**ఇల్లందు, మే 29(నినాదం న్యూస్):**
జూన్ 2న సింగరేణి ఏరియా ఇల్లందులో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జయ ప్రదం చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. బుధ వారం జిఎం కార్యాలయంలో అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించి వేడుకలను అన్ని గనులు,విభాగాలలో నిర్వహించాలని సూచించారు.ముందుగా జిఎం కార్యాలయంలో జాతీయ జెండా ఎగిరేసి జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేసి,జేకే స్కూల్ గ్రౌండ్ వరకు తెలంగాణ పరుగును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించే వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను,ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు,మహిళలతో తెలంగాణ రుచులు,తినుబండారాల స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు,పట్టణ ప్రజలు,పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.యస్ఓటూ జిఎం మల్లారపు మల్లయ్య,జేకే ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు,ఐడి ఇంజనీర్ గిరిధర్ రావు,ఏరియా ఇంజనీర్ నరసింహరాజు,డిజియం పర్సనల్ జివి మోహన్ రావు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు

- వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్ డీలర్లతో సమావేశం
- ఇల్లందు డీఎస్పీ ఎన్.భానుచంద్ర



**ఆళ్లపల్లి మే 29 నినాదం న్యూస్:**
మండలంలో నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఒక్క రైతు నష్టపోద్దని, ఫర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మొద్దని, వాటిని అరికట్టేందుకు స్థానిక వ్యవసాయ శాఖ అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని ఇల్లందు డీఎస్పీ ఎన్.భానుచంద్ర వ్యాపారస్తులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై రతీష్ అధ్యక్షతన స్టేషన్ పరిధిలోని వ్యాపారస్తులకు నకిలీ విత్తనాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాల విషయంలో రైతులను చైతన్య పరచాలని, మండలంలో ఒక్క రైతూ కూడా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వాడి తన పంట నష్టపోవద్దన్నారు. స్థానిక పోలీసులతో పాటు మండలంలో ఉన్న టాస్క్ ఫోర్స్ బృందం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, షాపుల్లో సోదాలు చేసి, శాంపిల్స్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని అందరు డీలర్లు షాపుల్లో తప్పనిసరిగా లైసెన్స్ ప్రదర్శించాలని, రైతులకు పూర్తి వివరాలతో రశీదులు తప్పక ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, ఫారం డీ సమర్పణ, లైసెన్స్ రెన్యువల్ చేయడం, షాపు మార్పు వివరాలు, తదితర వంటివి ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఎవరైనా గ్లైపో సెట్ లాంటి కలుపు మందు, హెచ్‌టీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాలతో పాటు గడువు తేదీ ముగిసినవి అమ్మినా, లైసెన్స్ లేకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పీడీ యాక్ట్ నమోదుకు సైతం వెనకాడమని స్పష్టం చేశారు. అధిక లాభార్జన కోసం డీలర్లు ప్రభుత్వ గుర్తింపు లేని వాటిని అమ్మొద్దన్నారు. మండలానికి బయటి నుంచి నకిలీ విత్తనాలు తెచ్చి రహస్యంగా అమ్మే వారి సమాచారం పోలీస్ శాఖకు అందివ్వాలని కోరారు.విత్తన ఫెర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను,ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ టి.సురేష్, ఆళ్ళపల్లి ఎఈఓ విజయ్ వంశీ, మర్కోడు, ఆళ్ళపల్లి, అనంతోగు, మామకన్ను, జగ్గుతండ వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, నరెడ్ల శ్రీనివాస రావు, తాళ్లపల్లి నాగేశ్వరరావు, బూర్గ రాంబాబు, కె.బసవయ్య, ఎస్.ప్రభాకర్, ఎఎస్ఐలు రాజేశ్వరరావు, వెంకట్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమికులకు ఆదర్శ వివాహం జరిపించిన అక్షర మహిళా కాంగ్రెస్ మండలి

**మణుగూరు మే 29( నినాదం న్యూస్) :** పెద్దల అంగీకారం కుదరకపోవడంతో ఓ ప్రేమ జంట మణుగూరు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు కూడా ప్రేమ వివాహానికి నిరాకరించారు. దీంతో ఆ జంట కాంగ్రెస్ అక్షర మహిళా సంఘం వారిని ఆశ్రయించగా ప్రేమ జంటను హక్కును చేర్చుకునే ఇరువురి పెద్దలను తో మాట్లాడి అన్ని వివరాలు సేకరించి బుధవారం ఉదయం మణుగూరు మండలంలో తో గూడెం గ్రామంలో నెలకొన్న సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణంలో పెద్దల సమక్షంలో ఆదర్శ వివాహము జరిపించారు. అనంతరం వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మణుగూరులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన గజాల చిట్టితల్లి 21 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన మేడిపల్లి ప్రశాంత్ 25 పెద్దల అంగీకారంతో ప్రేమ వివాహం జరిపించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. విజయవాడకు చెందిన గజాల చిట్టితల్లి అనే యువతి భద్రాచలంలో ఒక ఫంక్షన్ నిమిత్తం రాగా అదే ఫంక్షన్ కు వరుడు మేడిపల్లి ప్రశాంత్ తల్లికి పరిచయం అవగా. పరిచయం కాస్త బంధు బంధుత్వంగా మార్చుకునేందుకు ఆమె ఈ చిట్టి తల్లిని తీసుకొని పినపాక మండలం భూపాలపట్నం గ్రామానికి చేరుకుంది. కొడుకు మేడిపల్లి ప్రశాంత్ ఆమెను ఇష్టపడ్డాడు కొద్ది రోజులు తర్వాత చిట్టితల్లి ప్రశాంత్ ప్రేమలో పడ్డారు. ఏడాది కాలం తల్లి వాళ్ళని ఇద్దరినీ ఇంట్లోనే ఉంచుకొని పెండ్లి అనేసరికి ఇద్దరిని ఇంటి నుండి బయటకు పంపించేసింది. ఈ స్థితిలో దిక్కు



తోచని పరిస్థితులలో ఇద్దరు కలిసి మణుగూరు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కూడా ప్రేమ వివాహాన్ని చేయడంలో నిరాకరించడంతో అక్షరం మహిళా సభ్యులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన మహిళా సభ్యులు విజయవాడలో ఆమె చదువుతున్న హాస్టల్ కి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని వారితో సంప్రదింపులు జరిపి ఆ తర్వాత వరుడు తల్లిదండ్రులు భూపాల్ పట్టణంలో సంప్రదింపులు జరిపి ఇద్దరినీ ఒప్పించి మణుగూరు మండలంలో వేయించి ఉన్న సమ్మక్క సారక్క గుడి వద్ద పెద్దల సమక్షంలో ఆదర్శ వివాహం జరిపించి ఆ జంటను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

## ఆంధ్రాలో టిడిపిదే అధికారం

**- తెలుగుదేశం భద్రాద్రి జిల్లా నాయకులు కొత్తపల్లి**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :** ఆంధ్రాలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాబోతోందని టిడిపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు, చింతకుంట రైట్ క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ, జగన్ పట్ల ఆంధ్ర ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. వైసిపి పథకాల కంటే ఆ పార్టీ నాయకత్వం వేదింపులు సాగింపులు ప్రజలకు గుర్తున్నాయన్నారు. జగన్‌ని గద్దించాలనే లక్ష్యంతో కసిగా ఆంధ్ర ఓటర్లు ఈసారి ఓటింగ్‌లో పాల్గొన్నారని, అందుకే గతం కంటే ఈసారి మూడు శాతం ఓటింగ్ పెరిగింది అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు వల్లనే పోలింగ్ శాతం పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంటే ఆంధ్రప్రదేశ్‌కి సంపూర్ణ న్యాయం జరుగుతుందని, ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో ఓటర్లు టిడిపి కూటమి వైపు మొగ్గు చూపారని అన్నారు. తను అనేక ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని, కూటమి సభలకు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు హాజరై మద్దతు పలికారని, ప్రజాభిమానం ఓట్ల రూపంలో వర్షంలా కురిసింది అన్నారు. సర్వేలలో టిడిపి కూటమిదే అధికారం అని తెలుస్తోందని చెప్పారు. వైసిపి పాలనలో సంక్షేమం ముసుగులో అరాచకం ఏర్పడిందని అక్కడి ప్రజలు చెప్పారని రామాంజనేయులు తెలిపారు.వైసీపీ ప్రభుత్వాన్ని గద్దతించడం కోసం ఆంధ్ర ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూపులు చూసారని తెలిపారు. ఆంధ్రాలో టిడిపి అధికారం చేపట్టగానే తెలంగాణలోనూ శరవేగంగా రాజకీయ మార్పులు చోటు చేసుకుంటాయని కొత్తపల్లి చెప్పారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఉందన్నారు. కొంతమంది అవకాశవాద నాయకులు పార్టీ వీడి వెళ్లినప్పటికీ పార్టీ బలం ఏ మాత్రం తగ్గలేదన్నారు. తెలంగాణలో టిడిపి ఏ పార్టీకి మద్దతు ఇచ్చినా లేదా ఏ అభ్యర్థికి సపోర్ట్ చేసినా వాళ్ళే గెలుస్తున్నారని రామాంజనేయులు వెల్లడించారు. ఆంధ్రాలో అధికారం చేపట్టిన తర్వాత చంద్రబాబు నాయుడు తెలంగాణపై దృష్టి పెడతారని ఇక్కడ కూడా వచ్చే ఎన్నికల నాటికి పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. తెలంగాణలో అధికారం లేకపోయినా పార్టీ క్యాడర్ చెక్కుచెదరని విశ్వాసంతో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విత్తనాలకు రైతులు ఇబ్బందులు పడకుండా, నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రామాంజనేయులు కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**మణుగూరు మే 29( నినాదం న్యూస్) :** జూన్ 2న జరగబోవు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించేందుకు మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థ అన్ని ఏర్పాట్లను ముమ్మరంగా సిద్ధం చేస్తున్నారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సంస్థలో నిర్వహించే ప్రతి ఏడాది సంబరాలను భద్రాద్రి స్టేడియం గ్రౌండ్లో నిర్వహించేందుకు సింగరేణి అన్ని ఏర్పాట్లు చేస్తుంది. సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి కుటుంబ సభ్యులు పట్టణ పుర ప్రముఖులు పెద్ద ఎత్తులో వచ్చేవారు సందర్శకులకు ఎటువంటి లోటు జరగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ తెలిపారు. బుధవారం సింగరేణి కాలరీస్ సంస్థ నుంచి విడుదల చేసిన ప్రతిగా ప్రకటనలో ఆయన ఈ విధంగా వివరించారు భద్రాద్రి స్టేడియం గ్రౌండ్లో తెలంగాణ సంబరాలను నిర్వహించేందుకు పెద్ద ఎత్తులో ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల విన్యాసాలు నృత్యాలు తదితర కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు వచ్చే అతిధులకు ప్రత్యేక గ్యాలరీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. స్టేడియం గ్రౌండ్లో సందర్శకులకు మంచినీటి సౌకర్యంతో పాటు కుర్చీలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల్లో దాదాపు ప్రతి ఏడాది లాగానే ఈ ఆదాది కూడా సుమారు 50000 మంది పాల్గొనే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. సందర్శకులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మణుగూరు



డిఎస్పి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రౌండ్స్ లో అందరికి సందర్శకుల కోసం అనేక హోటల్స్ టీ స్టాల్స్ రుచికరమైన పదార్థాలు రకరకాల వస్తువులు విక్రయించేందుకు స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందరి సహాయ సహకారాలతో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం శ్యాంసుందర్ ఏజీఎం వెంకటేశ్వర్లు ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి వీరభద్రం రమేషు శ్రీనివాసరావు శోభన్ బాబు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో రైతులకు ఉచితంగా విత్తనాలు అందించాలి

**ఖమ్మం మే 29, ( నినాదం న్యూస్ ):**
ఖరీఫ్ సీజన్లోని అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు 50% సబ్సిడీపై, దళిత, గిరిజన, చిన్న,సన్న కారు, రైతులకు ఉచితంగా ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని తదితర రైతాంగ సమస్యలపై ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం తాసిల్దార్ కి అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపికెఎస్) ఆధ్వర్యంలో ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తూ ఖరీఫ్ సీజన్ వ్యవసాయం ప్రారంభమైనప్పటికీ రైతాంగానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పురుగు మందులు ప్రభుత్వం సప్లై చేయకుండా ప్రైవేటు వ్యాపార వర్గాలపై ఆధారపడటం వల్ల నకిలీ నాశిరకం ,కల్తీ విత్తనాలు రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నాయని ఫలితంగా రైతాంగం వేలాది రూపాయలు నష్టపోతున్నారని దీన్ని అరికట్టంలో గత ప్రభుత్వ వర్గాలు వైఫల్యం చెందాయని వెంటనే కల్తీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాల్ని ప్రభుత్వ సంస్థల ద్వారా రైతాంగానికి సప్లై చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ నేటికీ అమలు జరపలేదని వెంటనే ఏకకాలంలోనే రెండు లక్షలు రుణమాఫీ అమలుపరిచి, కొత్త రుణాలు రైతాంగానికి వచ్చేట్టుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వరి పంటకు 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తానన్న హామీకి కేవలం సన్న రకానికి మాత్రమే అని ప్రకటించడం సరైనదికాదని అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు చొప్పున బోనస్ తక్షణమే వర్తింపజేయాలని అన్నారు



.గత రెండు సంవత్సరాల నుండి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పంట నష్టపరిహారం రైతులకు నేటికీ అందలేదని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ఇన్సూరెన్స్ పథకాన్ని అన్ని పంటలకు వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతుకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇచ్చి రైతులను మోసం చేస్తున్నదని, తక్షణమే స్వామినాథన్ కమిషన్ సిఫార్సును అమలు చేయాలని డిమాండ్ చేశారు .అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు కే లోత్ లక్ష్మణ్, ధరావత్ లక్ష్మణ్, తేజ, వద్దే వెంకటేశ్వర్లు,,గుణగంటి వీరబాబు, భూక్య రమణ, కేళోత్ ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**-ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి**

**-ఎంపీపీ మంజుభార్గవి, జడ్పిటిసిహనుమంతు**



**ఆళ్లపల్లి మే 29 నినాదం న్యూస్ :**
మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో రమాదేవి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కొమరం హనుమంతరావు, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య హాజరయ్యారు.మండల వ్యాప్తంగా పలు శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమస్యల పట్ల చేయాల్సిన పనులను గుర్తించిన పనులను తమ నివేదికల ద్వారా సర్వసభ్య సమావేశానికి తెలిపారు. ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి, జడ్పిటిసి కొమరం హనుమంతు మాట్లాడుతూ... మా యొక్క పదవీకాలం జూలై 6 ముగుస్తుందని అందుకని చివరి సమావేశం అవుతుందని ప్రస్తుతం ప్రతి గ్రామపం చాయతీ పరిధిలో అధికారుల పాలన నడుస్తుందని దీంతోపాటుగా మండల పరిషత్ లో ప్రత్యేక అధికారుల పాలన వస్తుందని తెలియజేస్తూ అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వపరచుకుంటూ పరిపాలన సాగించాలని మనలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్ని శాఖల అధికారులను కోరారు.విత్తనాల అవగాహన సదస్సు గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ ల సహకారంతో నిర్వహించాలి అని అల నిర్వహించకపోవడం వల్ల చాలా చోట్ల నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు అని వాటిని కట్టడి చేయడం కోసం ....వ్యాపారస్తుల షాప్ లు తనిఖీ చేయాలని అని కోరారు.సహకార సంఘం ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు నిలిపివేయాలి అన్యాక్రాంతం ఔతున్న్ ప్రభుత్వ భూములు రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రొటెక్ట్ చేయాలి బోర్డులు పెట్టాలి ప్రభుత్వ స్థలాల్లో భవిష్యత్లో ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఇల్లు , బహుళ అంతస్తుల కట్టిన ప్రభుత్వానికి అవసరమైన సమయంలో కచ్చితంగా తీసుకుం టుంది కనుక కబ్జా దారులకు ఆస్తి నష్టం జరగ కుండ ముందే హెచ్చరికలు జారీ చేయాలి అని తెలిపారు.

## రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అధికారులు చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి మే 29 ( నినాదం న్యూస్):**
రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే మెరుగుపరచాలని రోడ్లను మరమ్మతులు చెయ్యాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది . బుధవారం స్థానిక ఇండస్ట్రీ రోడ్ లోనే జాల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ముఖ్య సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముహమ్మద్ సలాం మాట్లాడుతూ ఖమ్మం నడిబడ్లో చుక్క నీళ్లు పడితే చెరువులుగా మారిపోయే పరిస్థితి ఉందని, మయూరి సెంటర్, బస్టాండ్ సెంటర్ కాలవోడు ప్రాంతాల్లో చుక్క నీళ్లు పడితే చెరువు లాగా మారిపోయే పరిస్థితి ఉందని గతంలో అనేకసార్లు మనం చూడటం జరిగింది. దృష్టిలో పెట్టుకొని అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలే



అదేవిధంగా ఏవైతే మున్నేరు ప్రాంతాలు ఉన్నాయో ఆ మున్నేరు ప్రాంతాల్లో గతంలో కరకట్ట గట్టిస్తామని చెప్పి హామీ ఇచ్చి నామమాత్రంగా 2 మాత్రమె చేశారు. దృష్టిలో పెట్టుకొని అక్కడ కూడా తగు చర్యలు చేపట్టాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది .అదేవిధంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది ఖమ్మం నగరంలో కనీసం స్వచ్చమైన నీటిని కూడా ఇవ్వని పరిస్థితి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చూస్తున్నమన్నారు .అందుకోసమే వర్షం పడితే మళ్ళీ మురుగునీరు వచ్చే పరిస్థితి ఉంది కాబట్టి దానికి వెంటనే స్వచ్ఛమైన మంచినీటిని ఖమ్మం కార్పొరేషన్ ప్రజలకు అందించాలని చెప్పి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం విజ్ఞప్తి చేశారు .

# పచ్చి రొట్ట విత్తనాలపై, విత్తన ఎంపిక కొనుగోలుపై ప్రెస్ కాన్ఫరెన్స్

**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని తూర్పు వరంగల్ నియోజకవర్గంలోని ఖిలా వరంగల్‌లో పచ్చిరొట్ట విత్తనాలపై, విత్తన ఎంపిక, కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది. బుధవారం పి ఏ సి ఎస్, ఖిలా వరంగల్లో ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించిన డి ఉష, వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి. ఆమె మాట్లాడుచూ పచ్చి రొట్ట విత్తనాలపై, రైతులకు విత్తన ఎంపిక, కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.



**పచ్చి రొట్ట విత్తనాలు..**

వరంగల్‌జిల్లాలో పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ విత్తనాలును60% రాయితీపై 4000 క్వింటాళ్ళు కేటాయించగా ఇప్పటివరకు 2500 క్వింటాళ్ళు రావడం జరిగినదని,ఇంకా 1480 క్వింటాళ్ళు కూడా పంపించుటకు విత్తనాబివృద్ధి సంస్థ వారు ఏర్పాటు చేసినారు, ఇట్టి విత్తనాలకు రైత్తులకు 60% రాయితీపై పంపిణి చేయబ డును. 30 కిలోల బ్యాగు పూర్తి ధర రూ 2790 రాయితీ, రూ 1674, రైతు చెల్లించవలసిన ధర రూ1116 లు.

**విత్తన ఎంపిక.. కొనుగోలులో**

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

రకాల ఎంపిక కన్నా కూడా పంటల యాజమాన్యం చాలా ముఖ్యం. ప్రత్తిలో హైబ్రిడ్ బి జి -2 రకాలన్నీ కూడా ఇంచుమించు సమాన దిగుబడిని ఇవ్వగలవు. 90 %దిగుబడి ముఖ్యంగా మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం వలన వస్తుంది. 10% మాత్రమే దిగుబడి విత్తన ఎంపికపై ఆదారపడి ఉంటుందని, రైతులు ఒకటి రెండు రకాల కోసం డిమాండ్ క్రియేట్ చేయకుండా మార్కెట్‌లో మన ప్రాంతానికి కేటాయించిన అనువైన వివిధ హైబ్రిడ్ రకాలను ఎంపిక చేసుకొని సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి.వరంగల్ జిల్లాకు సుమారుగా 3 లక్షల ప్రత్తి ప్యాకేట్స్ అవసరం ఉంటుందని, ఇప్పటి వరకు మార్కెట్ లో 5.75 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి . ఇంకా 5.0 లక్షల ప్యాకెట్ల వరకు మార్కెట్‌లోకి రావడానికి ఏర్పాటు చేయడం జరిగినది. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, అలాగే రసీదులో పూర్తి వివరాలు ఉండాలని, విత్తన ప్యాకెట్, బిల్లును వంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలి.రాత్రి వేళలో అమ్మిన వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దు. ఎవరైనా అమ్మితే వ్యవసాయ శాఖకు తెలిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.ప్యాకెట్‌పై ఉన్న రేటు కంటే అధిక రేటుకు ఎవరైనా అమ్మినచో వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రతి హైబ్రిడ్ బి జి -2 ప్యాకెట్ ఎంఆర్‌పి ధర రూ 864. విత్తన కవర్ పై ఉండవలసిన వివరాలు చూసుకోవాలని, విత్తనం పేరు, రకం, ఎక్స్పైరీ డేట్, లాట్ నెంబర్, జిఈఏసి నెంబర్ ఉండాలని,లూసుగా ఉన్న, తెల్ల గుడ్డ సంచులలో ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేయరాదు. బి టి -3 విత్తనాలను కొనుగోలు చేయరాదు. ప్రభుత్వ అనుమతి లేదు. వరి కంటే ముందు పచ్చి రొట్టె పైరు తప్పనిసరిగా సాగు చేసుకోవాలి.

వరిని వీలైనంత వరకు నేరుగా నారు మడి లేకుండా వెదజల్లే పద్ధతిలో సాగు చేయాలి.రైతులెవరు తొందరపడి ఎత్తుకోకూడదు 65-70 ఎం ఎం వర్షం కురిసిన తర్వాతనే విత్తనం వేయాలి.పంటల అవశేషాలను తగలబెట్ట కూడదు భూమిలో కలియుదున్నాలి.నాణ్యత లేని, కల్తీ విత్తనాలు,ఎం ఆర్ పి ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మినచో సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తేసుకోబడును. ఈ కార్యక్రమంలో జి విజ్ఞాన్ మండల వ్యవసాయ అధికారి, వరంగల్, జనార్దన్, పి ఎ సి ఎస్ చైర్మన్, ఖిలా వరంగల్ పి సారంగం, కన్సల్ టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సి హెచ్ కృష్ణా రెడ్డి, వ్యవసాయ అధికారి టెక్నీకల్, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం, వరంగల్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే
# చర్యలు తప్పవు
### కేసముద్రం ఎస్ఐ వంశీధర్



**కేసముద్రం, మే 29 (నినాదం న్యూస్):** రుతుపవనాల మార్పుతో వర్షాకాలం సీజన్ మొదలవుతున్న దృశ్య రైతులు తమ వ్యవసాయ పనులపై పలురకాల విత్తనాలు ఉప యోగించాలని ఆసక్తి చూపుతారు. రైతుల అమాయక త్వాన్ని ఆసరా చేసుకుని రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లు సమాచా రం అందిస్తే అట్టి షాపులపై చర్యలు తీసుకుంటామని కేసము ద్రం ఎస్సై వంశీధర్ తెలియజేశారు. రైతులు నకిలీ విత్తనాలు తీసు కొని మోసపోవ ద్దని, పంట నష్టం తెచ్చుకోవద్దని సూచించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే ఉపయోగించి వారి వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్లో పలు రకాల విత్తనాల కంపెనీలు అందుబాటులో ఉన్నప్పటికీ లైసెన్స్ కలిగిన షాపులలో మాత్రమే విత్తనాలు కొనాలని, అదేవిధంగా రీసైకిల్డ్ సీడ్స్ వాడడం వల్ల లేబుల్ లేనటువంటి సీడ్స్ వాడడం వల్ల పంట నష్టం వాటిల్లె అవకాశం ఉందని, నాణ్యమైన టువంటి లైసెన్స్ కలిగిన సర్టిఫైడ్ కంపెనీలు అందిం చేటువంటి విత్తనాలు మాత్రమే ఉపయోగించాలని రైతులను కోరారు. మీ పరిసరాల ప్రాంతాలలో ఎవరైనా షాప్ లేకుండా విత్తనాలు అమ్మిన, రెసికిల్డ్ సీడ్స్‌బ్లాక్‌లో అమ్మినా, రిసిప్ట్ లేకుం డా సీడ్స్ ఇచ్చినా ఇతర రాష్ట్రాల నుంచి కాని జిల్లాల నుంచి నకిలీ విత్తనాలను అందించినా పోలీసు వారికి సమాచారం అందించాలని ఎస్ఐ వంశీదర్ తెలియజేశారు.

## మేమున్నామని.. నీకేం కాదని..
**తోటి గ్రామస్తుడికి లక్ష ఆర్థిక సాయం**



**కేసముద్రం, మే 29, (నినాదం న్యూస్):** కల్వల గ్రామానికి చెందిన కేసముద్రం మాజీ వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంత రాములు అనారోగ్యంతో రెండు రోజుల క్రితం హన్మకొండలోని పినాకిల్ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతుండగా బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డితో గ్రామానికి చెందిన నాయకులు అనంతరాములును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకు న్నారు. ఆయన వైద్యాఖర్చుల నిమిత్తం సంజీవ రెడ్డి రూ. 10వేలు, గ్రామస్తులు సేకరించిన విరాళాలు లక్ష రూపాయ లను అనంత రాములు కుటుంబసభ్యులకు అందించి కల్వల గ్రామస్థులు మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాస్, మోడెం వెంకటేశ్వర్లు, నాయకులు చింతనూరి చిన్న వెంకన్న, సుంకరి వెంకన్న, పొడేటి దినేష్, కొంతం శరత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# సోమరపు వంశీయుల సమ్మేళనం విజయవంతం చేయండి
**సోమారపు వంశీయుల వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సోమారపు వీరస్వామి**

**కేసముద్రం, మే 29, (నినాదం న్యూస్):** సోమారపు వంశీల వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షుడు సోమారపు వీరస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ జనగాం కమిటీలు వేయడం జరిగింది. సోమారపు శ్రీరాములు మాట్లాడుతూ తమ యొక్క వంశం జనగామ జిల్లా ఏడునూతల గ్రామం నుండి పురుడు పూసుకుని రంగాపురం, దంతాలపల్లి. వివిధ మండలాల్లో వ్యాప్తి చెంది ఉంది. వీరందరిని ఒక వేదికపై ఏకం చేయుటకు నడుము బిగించి ముందడుగు వేసిన సోమారపు వీరస్వామికి కృతజ్ఞత తెలిపారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఒక వేదికపై కలవబోతున్న గొప్పపండుగ ఇది అని అన్నారు. మనిషి పుట్టడం గిట్టడం సహజం కానీ వంశీయులను ఒక వేదికపై నిలపడం గొప్పతనం అని కొనియాడారు. సోమారపు వంశీ యుల గెట్ టుగెదర్ పోగ్రామను వంశీయులంతా ఏకమై విజయవంతం చేయాలనిఅన్నారు. ఈ సందర్భంగా వీరంతా



కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో గల రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశం అయ్యారు. ఇట్టి సమావేశ కమిటీలకు అమీనాపురం, ఇంటికన్నె, తాళ్లపూసపల్లి. కేసముద్రం టౌన్, గ్రామాల సోమారపు వంశీయులు శ్రీరాములు, హైదర్, ఈశ్వర్, యాకన్న, ఎల్లయ్య మదర్, వెంకటయ్య, పాల్గొన్నారు.

# రైతులు గడవు తేదీలను పరిశీలించాలి..
### మండల వ్యవసాయ శాఖ అధికారిణి సరోజ

**మిర్యాలగూడ.మే 29(నినాదం న్యూస్):** రైతులు పంట పొలా లకు అవసరమయ్యే విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీని కచ్చితంగా గమనించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి గుర్రం సరిత కోరారు. బుధవారం పట్ట ణంలోని పలు విత్తన విక్రయ కేంద్రాలను పరిశీలించి అమ్మకం, నిలువ వివరాలను తెలుసుకున్న తర్వాత ఆమె మాట్లాడుతూ రైతులకు విక్రయించే విత్తనాలు ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయించొద్దని సూచించారు. అదేవిధంగా దుకాణంలో



విత్త నాల సరకు, వాటి ధరలను కచ్చితంగా దుకాణం ఎదుట స్టాక్ బోర్డులో ప్రదర్శించాలని అన్నారు. ఎవరైనా నాణ్యతలేని విత్తనా లను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ ఉన్న దుకాణదారుని వద్దనే కొనుగోలు చేయాలని, రసీదు తోబాటు విత్తనంల సంచిపై గల ట్యాగ్‌ను పంట చేతికి వచ్చేంతవరకు భద్రపరచాలని ఆమో సూచించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



### వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్

**మల్హర్ రావు, మే 29( నినాదం న్యూస్:** మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ తో కలిసి కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కావలసిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందించాలని , ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి క్రయవిక్రయాలు జరపాలని దుకాణ నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ మార్కెట్లోకి విత్తనాలను తరలించి అధిక ధరలకు అమ్మితే దుకాణం యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అమీనాబాద్‌లో క్షుద్ర పూజల కలకలం

- గుప్త నిధుల కోసం ఇంట్లోనే క్షుద్ర పూజలు..?
- భయాందోళనకు గురైన గ్రామస్తులు
- ఓ పాడుబడ్డ ఇంట్లో క్షుద్ర పూజల తతంగం
- స్థానికులు పోలీసులకు సమాచారం
- సంఘటనా స్థలాన్ని చేరుకుని ఆరుగురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కోదాడ,మే 29(నినాదం న్యూస్):** గుప్త నిధుల మోజు ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. దీనికోసం ఎంత దూరం అయినా వెళతారు దేనికైనా తెగిస్తారు. తాజాగా ఇటువంటి ఓ సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ ఇంట్లో గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు చేస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన పద్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇంట్లో పూజలు చేస్తే ఆరోగ్య సమస్యలు పోవడంతో పాటు గుప్త నిధులు లభిస్తాయని మాయమాటలతో నమ్మబలికారు. సదురు మహిళ ఒప్పుకోవడంతో రాత్రి పాడుబడిన ఇంట్లో పెద్ద గొయ్యిని తవ్వి అందులో బొమ్మను ఉంచి పూజలు నిర్వహించారు. ఇంట్లో నుంచి పెద్ద శబ్దాలు వస్తుండటంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దాడులు నిర్వహించిన పోలీసులు పూజలను అడ్డుకుని పద్మతో సహా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.పూజల్లో ఓ మైనర్ బాలిక కూడా పాల్గొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈఘటనతో చుట్టుపక్కల స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గత 15రోజుల క్రితమే ఆ ఇం



టిలో గుంతను తవ్వినట్లుగా స్థానికులు చెబుతున్నారు.

**లంక బిందెలు ఉన్నాయంటూ నమ్మబలికి...**

గ్రామానికి చెందిన బియ్యాల పద్మ ఆరోగ్య సమస్య కారణంగా కొన్ని రోజులుగా కోదాడ మండలంలో ఇటీవల ప్రసిద్ధిగాంచిన దేవాలయ సన్నిధిలో ప్రతిరోజు వెళ్లి నిద్ర చేసి స్వామివారిని దర్శించుకుంటూ వస్తుంది. ఈ క్రమంలోనే అక్కడ పలువురు వ్యక్తులు పరిచయం కావడంతో, ఒంటరి మహిళలను టార్గెట్ చేసి ఆమెకు డబ్బు ఆశ చూపించి, క్షుద్ర పూజలు చేసి లంక బిందెలను వెలికి తీస్తే నీ కష్టాలు పోతాయని నమ్మబలికి ఈ తతంగం అంతా జరిపించాలని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

**మూఢనమ్మకాలపై కళాజాత ప్రదర్శన...**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, మహిళలు తమకు గిట్టని వారు కొందరు తమపై మంత్రాలు చేస్తారు, బాణమతి చేస్తారు అనే మూఢనమ్మకాలను చా లా మట్టుకు నమ్ముతారని, వీరిలోమూఢ నమ్మకాలను తొలగించడం కోసం కళాజాత బృందంచే శాస్త్రియంగా పలు అంశాలను ప్రజల సమక్షంలోప్రదర్శించడం జరిగిందని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ అమీనాబాద్ గ్రామ ప్రజలనుద్దేశించి మా ట్లాడుతూ, ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మవద్దని,ప్రతి దానికి ఒక శాస్త్రియ కారణం ఉంటుందని, దానిని ప్రజలు మంత్రశక్తిగా భావించడం జరుగుతోందని, ప్రజలు మంత్రాలను నమ్మవద్దని వారికి అవగాహన కల్పించారు.

## ఇసుక అక్రమ డంపు...



**నూతనకల్ మే 29 నినాదం న్యూస్):** పేదోడి సొంత ఇంటి నిర్మాణానికి ఒక ట్రిప్పు ఇసుక తెచ్చుకోవాలంటే ఎన్నో నిబంధనలు చెప్పే అధికారులు ఇసుక వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని తాళ్లసింగారం పాఠశాల పక్కన ఖాళీ స్థలంలో ఇసుక డంపింగ్ చేసి తరలిస్తూ సొమ్మును ఖాజేసుకుంటున్నా అదే గ్రామానికి చెందిన పన్నాల సైదిరెడ్డి అక్రమంగా ఇసుకను డంపులు చేసినట్టు తెలియగానే అట్టి ఇసుకను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

## కబ్జా నుండి చెరువు
# శిఖరం భూమిని కాపాడండి
### సిపిఎం డిమాండ్



**మిర్యాలగూడమే 29(మెట్రో న్యూస్):** కబ్జాల నుండి చెరువు శిఖం భూములను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణ శివారులో ఉన్న పందిర్లపల్లి చెరువు శిఖం భూములను ఆక్రమణ గురవు తుండగా ఆ భూములను సిపిఎం బృందం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 118 సర్వే నెంబర్లు సుమారు 203 ఎకరాలు చెరువు భూమి ఉందని 114 సర్వే నెంబర్లులో సుమారు 128 ఎకరాలు బంచరాయ భూమి ఉందని తెలిపారు. ఆ భూములను ప్రస్తుతం కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 114 సర్వే నెంబర్లులో బంచరాయి భూమి పూర్తిగా ఆక్రమణకు గురైందని ఇప్పుడు చెరువు శిఖంగా ఉన్న 118 సర్వే నెంబర్లులో భూము లను కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టా భూమి ఉందని సాకుతో చెరువు శిఖం భూములను చదును చేసి కబ్జా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరించడం పై అనుమానాలు కలుగుతున్నాయన్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలోని ఆయా మండలాలలో చెరువు పూడికతీత పేరిట అనుమతులు లేకుండానే మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపిం చారు. నిబంధనలకు వ్యతిరేకంగా చెరువు మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తూ మట్టి మాఫియాను చేస్తున్నారని విమర్శించారు. దాని ఫలితంగా చెరువులలో నీరు నిల్వ ఉండే పరిస్థితి లేకుండా పోతుందని భవిష్యత్తులో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతాయనిఆవేదన వ్యక్తం చేశారు. పొలాలకు తరలించాల్సిన మట్టిని వెంచర్లకు ఇటుక బట్టీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా రని దీనిపై వెంటనే అధికారులు స్పందించి మట్టి తరలింపు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మట్టి మాఫియాను అరికట్టాలని, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలన్నారు రెవె న్యూ ఇరిగేషన్ అధికారులు చెరువు లను పూర్తిస్థాయిలో సర్వేలు నిర్వహించి హద్దులు నిర్ణయిం చాలని సూచించారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పరుశురాములు, నాయకులు పగిడోజు రామ్మూర్తి, కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, దేవయ్య, రామారావు, సీతారాములు, బిక్కన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి



**నూతనకల్ మే 29(నినాదం న్యూస్):** తమ భూమి అక్ర మంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మండల కేం ద్రంలోని బుధవారం తాసి ల్దార్ కార్యాలయం ఎదుట బాధితులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే మాచనపల్లి గ్రామానికి చెందిన మొరిగాల రమేష్ గౌడ్ చిన్ననేమిల ఎక్స్ రోడ్ దగ్గర సర్వేనెంబర్ 79 అ 1.18 గుంటల భూమిని రాచకొండ అయోధ్య తండ్రి బుచ్చయ్య భూమిని ఆక్రమిం చుకొని గత కాలంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ జమీరుద్దీన్ 9 సంవత్సరాలుగా కోర్టులో భూ వివాదం కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ చేశారని బాధితులు తాసిల్దార్ శ్రీనివాస్ రావు ఎదుట మొరపెట్టుకున్నారు.

## పత్తి విత్తనాలు కొనుగోలులో
# రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
### ఎ ఓ. శ్రావణ కుమారి



**చింతపల్లి, మే 29(నినాదం న్యూస్):** పత్తివిత్తనాలు కొనుగోలు చేసే రైతులు తగిన జాగ్రత్తలు పాటిం చాలని మండల వ్యవసా య అధికారి పి.శ్రావణ్ కుమారి సూచించారు. మండలంలోని వింజమూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రైతులతో అమె మాట్లాడారు. ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి మాత్రమే పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.కొనుగోలు చేసిన వెంటనే బిల్లు తప్పకుండా తీసుకో వాలని అమె చెప్పారు. పత్తిసాగు చేసే రైతులు పంటకు సంబంధించిన చీడల నివార ణకు తమ గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఏఇఓ.లను సంప్రదించి సలహాలు,సూచనలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో దుకాణదారులు ఇచ్చే సలహాలు పాటించి, ఇష్టానుసారంగా పురుగుల మందులు, ఎరువులను వినియోగించి పంట నష్టం, తక్కువ దిగుబడి తదితర సమస్యలకు గురికారాదని ఆమె సూచించారు. పంటలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి తగిన సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వింజమూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. మధు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్జన్నపై అభిమానం చాటుకున్న అనిల్ కుమార్ గౌడ్



**సుల్తానాబాద్, మే 29 (నినాదం న్యూస్):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుపై కాంగ్రెస్ నాయకుడు గడ్డం అనిల్ కుమార్‌గౌడ్ కొండగట్టుకు పాదయాత్ర ప్రారంభించి అభిమానాన్ని చాటాడు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందితే కాలినడకన కొండగట్టు అంజన్న ద ర్శనం చేసుకుంటానని మొక్కిన సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్ కుమర్ గౌడ్ అనే యువకుడు తన మొ క్కు తీర్చుకునేందుకు తొగర్రాయి గ్రామం నుండి కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం వరకు బుధవారం కాలినడకన వెళ్లాడు. అలాగే తన అభిమాననాయకుడుచింతకుంటవిజయ రమణారావు గెలుపొందినసందర్భంగా తన మొక్కు చెల్లించుకున్నట్లు తెలిపారు. అంజన్న స్వామి కృ పా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉం డాలని ప్రత్యేకంగా వేడుకున్నానని అన్నారు.

# పాఠశాలల ప్రారంభం నాటికి మౌలిక వసతులు సిద్ధం కావాలి





## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం పానగల్ మండల పరిధిలోని దావాజీ పల్లి, దొండాయి పల్లి, రాయిని పల్లి గ్రామాల్లో సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశిలిలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్ల సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలని సూచించారు. దావాజీ పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలిం చారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, ఎంపీడిఓ కోటేశ్వర్, ఎంపీఓ రఘురామ్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, ఏపీఓ కురుమయ్య, ఇంజనీరింగ్ అధికారుల్లీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## నర్సమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, మే 29(నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి యాదయ్య మాతృమూర్తి ఓరుగంటి నర్సమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంక ణాల వెంకట్ రెడ్డి అన్నారు.ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్,సిమర్ల కృష్ణ యాదవ్ తదితరులున్నారు.

## కన్నుల పండగగా హనుమాన్ శోభాయాత్ర



**సుల్తానాబాద్, మే 29 (నినాదం న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శోభాయాత్ర మార్కండేయ కాలనీ లో ని పెరిగిద్ద హనుమాన్ ఆలయం నుండి అంగరంగ వైభవంగా ఆలయ చైర్మన్ ఆకుల రామేశ్వర రావు, కౌన్సి లర్ చింతల సునీత రాజు ప్రారంభించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీ హనుమాన్ ఆలయం నుండి హనుమాన్ శోభయాత్ర ప్రారంభమై పుర వీధుల్లో తిరుగుతూ జై శ్రీరామ్, జై శ్రీరామ్ అనే నినాదంతో ముందుకు సాగింది. ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో హనుమన్ దీక్ష స్వాములు, ప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్)** వనపర్తి పట్టణంలో సుమారు ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగింది. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాలతో బుధవారం జిల్లా కేంద్రంలో విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. గతంలో రోడ్ల విస్తరణలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో అసంపూర్తిగా పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పట్టణ ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని గుర్తించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంట్రాక్టర్ల కు బకాయి సొమ్ము ఇప్పించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేయడంతో ఈ మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లకు డబ్బును రిలీజ్ చేసింది. రూ 25 కోట్ల డబ్బులను కాంట్రాక్టర్లకు ఇప్పించడంతో ఈమేరకు బుధవారం వనపర్తిలో పెండింగ్ ఉన్నచోట్ల విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. త్వరలోనే పట్టణ ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలు ఇబ్బందులు ఎమ్మెల్యే కృషితో తొలగనున్నాయి.

పనులను బుధవారం వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పరిశీలించారు వనపర్తిలో అసంపూర్తిగా ఉన్న రోడ్లవిస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** జూన్ 3 నుండి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమం ద్వారా అత్యధిక విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం సాయంత్రం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాటశాల, మన ఊరు మనబడి కింద చేపడుతున్న మరమ్మతు పనులు, ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ, బడిబాట కార్యక్రమంపై విద్యా శాఖ అధికారులతోపాటు ఇంజనీ రింగ్, జడ్పి సిఈఒ, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3నుండి బడిబాట కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతున్నందున విద్యార్థుల నమోదు భారీగా జరగాలని ఆదేశించారు. బడి బయట పిల్లలు ఉండకుండా చూడాలన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి చేయడంతో పాటు బడిబాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులను అత్యధికంగా చేర్పిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో సైతం విద్యార్థులను చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేసరికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాటశాల, మన ఊరు మనబడి ద్వారా చేపడుతున్న పాటశాల మరమ్మతు పనులపై అధికారులతో క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టిపరిస్థి తుల్లో రాజీ పడేది లేదన్నారు. కే.జి.బి.వి లు, సంక్షేమ పాఠశాలల్లో సైతం అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతు పనులు, మౌలిక సదుపాయా లు, పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తుల పంపిణీ, బడిబాట కార్యక్రమంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహాక ఇంజనీరు మల్లయ్య, జడ్పి సిఈఒ యాదయ్య, డి.ఆర్డీఓ నాగేంద్ర, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కొత్తకొండ ఆలయ భూముల వేలం



**భీమదేవరపల్లి మే 29 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయమునకు సంబంధించిన వ్యవసాయ భూములను ఒక సంవత్సరం సాగు కొరకు బుధవారం రోజు వేలం పాట నిర్వహించారు. ఈ వేళలో సర్వేనెంబర్ 28 29 లోని 4-36 భూమిని ముప్పు వెంకటయ్య 15000 లకు హక్కులు పొందాడు. సర్వేనెంబర్ 97 లో 2-03 భూమిని 7400కు మంగ రవీందర్ హక్కుల పొందగా. సర్వేనెంబర్ 95లో1-17 భూమిని ఆరువేలకు గుర్రాల భాస్కర్ రెడ్డి, సర్వేనెంబర్ 12/2 లోని 1-00 6000కు చెంగల కొమురయ్య, సరైన మరి 39 లో 1-26 భూమిని 5 వేలకు జీనికిరి సదానందం, సర్వేనెంబర్ 40 లో 1-01 భూమిని 3200 కు కొత్త రవీందర్ రెడ్డిలు హెచ్చు పాట పాడి రానున్న సంవత్సర కాలానికి సాగుహక్కులు పొందారు. దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ నందు గల షాప్ నెంబర్ 2,3 లకు బహిరంగ వేలం నిర్వహించగా గుగులోతు లక్ష్మీ నాయక్ అధిక పాట పాడి లైసెన్స్ దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి సంజీవరెడ్డి, ఆలయ ఈవో పి కిషన్ రావు, పిడిశెట్టి కనకయ్య, పూదరి రవి, రమణ రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి (స్థానిక సంస్థలు)




**సిర్పూర్, మే 29(నినాదం న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను జిల్లా విద్యాధికారి అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి రోజు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు తమ పరిధిలో ప్రతి పాఠశాలను సందర్శించి పనుల పురోగతిపై పర్యవేక్షించాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ప్రణాళిక ప్రకారంగా పనులు చేపట్టి వంద శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతిరోజు నివేదిక అందించాలని, క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నజ్రుల్ నగర్ లో ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తుల కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ తో కలిసి సందర్శించారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం అవుతాయని, విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఏకరూప దుస్తులను సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా వారికి అవకాశం కల్పిస్తూ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. దుస్తుల తయారీ పురోగతిపై ఏ.పి.ఎం.లు, సి.సి.లు ప్రతిరోజు పర్యవేక్షించాలని, రోజువారి లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు తయారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఇంజనీరింగ్ అధికారులు, ఎ.పి.ఎం., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బోయినపల్లి పరామర్శ



**కరీంనగర్, మే 29(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కాపువాడకు చెందిన ఆరే కటిక సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిర్యాల్ కార్ నరేంద్ర్ దశ దినకర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొని నరేందర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులు ఉన్నారు.

# భూ ఆక్రమణపై తహసిల్దార్ విచారణ

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం...



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో గల శిఖం భూమి సర్వే నంబర్ 368 లోని 33 గుంటల భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని, అట్టి భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడాలని సోమవారం ఒకటవ వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన విషయము విధితమే. మంగళవారం ప్రభుత్వమే ఈశ్వరమ్మ పేరు మీద ఇచ్చిందని సారయ్య ప్రకటన చేసిన నేపథ్యంలో, ఈ విషయంపై బుధవారం ఆర్డిఓ ఆదేశాల మేరకు జమ్మికుంట రెవెన్యూ అధికారులు సర్వేయర్ ,ఆర్ఐ కబ్జా స్థలం మీదికి వెళ్లి విచారణ చేపట్టారు. 33 గుంటలు శిఖం భూమి అని శిఖము భూమిలో ఎందుకు మట్టి పోశారని అధికారులు ఈశ్వరమ్మ భర్త సారయ్యను ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వమే మాకు ఇచ్చిందని సమాధానము ఇవ్వగా పేపర్లను చూపించాలని అధికారులు అడగగా తన వద్ద ఉన్న పేపర్లను చూపించగా ఇది ప్రభుత్వ శిఖం భూమి అని ఇందులో మొరం పోయడం చట్ట వ్యతిరేకమని అధికారులు తెలిపారు. ఈ భూమిపై పూర్తి విచారణ జరిపేంత వరకు భూమిలోకి రావద్దని, మట్టి కూడా పోయ వద్దని అధికారులు ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ విషయంపై మండల తహసిల్దార్ ను వివరణ కోరగా ఈ భూమి ప్రభుత్వశిఖం భూమిగా తేలిందని, సారయ్య చూపించిన పేపర్లో 2005 పహాని లో శిఖం భూమి కబ్జా కాలంలో ఈశ్వరమ్మ అని ఉందని, అది ఏవిధంగా వచ్చిందని, ఒకసారి రెవెన్యూ పాత రికార్డులు చూసి చెప్పుతామన్నారు . పూర్తి విచారణ చేసి ,దీనిపై సమగ్ర నివేదిక తయారుచేసి, జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసిన సహించేది లేదని తహసిల్దార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ భూమిపై పూర్తి విచారణ జరుపుతామని వారు తెలిపారు.

## రాష్ట్రమంత్రి కొండా సురేఖ

# వివాహ వార్షికోత్సవ వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్)** తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవదాయ, ధర్మదాయ శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవ%శీ% శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోమలక్ష్మి.ఈ సందర్భంగా వారు స్థానిక వరంగల్ కాశిబుగ్గ లోని ఓ సిటీ లో గల మదర్ థెరిస్సా పిల్లల అనాథ ఆశ్రమంలో సోమలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి కొండ దంపతుల జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించి పిల్లలకు కేకు కట్ చేసి స్వీట్స్ పండ్లు పంచిపెట్టినారు. జీవిత కాలం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, వారి పై ప్రేమ, అభిమానం తో మానవ సేవే పరమావధి గా, ఏ దిక్కు లేని వాళ్లకు దేవుడే దిక్కుగా, పుణ్యకార్యం అనగా ఆ దైవ సమాణమైన ఏ దిక్కు లేని అనాదా పిల్లల మధ్య మంత్రి కొండ దంపతుల జన్మదిన వేడుకలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ బొట్ల నితిన్, వరంగల్ తూర్పు సోషల్ మీడియా డివిజన్ కో ఆర్డినేటర్స్ రాజశేఖర్, సంతోషిని, రాజేష్, వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు బొట్ల ప్రసాద్, క్యాతం శ్రీనివాస్, అంకం రాజేష్, మధర్ థెరిస్సా పిల్లల అనాథ ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంపై సిఎం రేవంత్ సమీక్ష



**మహేశ్వరం, మే 29 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు అంశాలపైన జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి, తెలంగాణ రాష్ట్ర చిహ్నం తుదిరూపు పైన చర్చించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు ఆవిష్కరించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నాడు చేసిన పోరాటం, త్యాగాలను ప్రతిబింబించే విధంగా చిహ్నం రూపొందించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సమావేశంలోఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వం ప్రధాన సలహాదారు వేంనరేంధర్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ గీత రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు యంయం కీరవాణి, కళాకారులు రుద్ర రాజేశం తదితరులు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. .

# కెసిఆర్‌ను భద్నామ్ చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ ఆడుతున్న నాటకం

- సత్యనారాయణకు ఉన్న రాజకీయ చరిత్రకు తనపై ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం కేసీఆర్‌కు బిఆర్ఎస్ పార్టీ అవసరం లేదు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు



**కరీంనగర్, మే 29(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మాట్లాడుతూ,కవ్వంపల్లి సత్యనారాయణకు ఉన్న రాజకీయ చరిత్రకు తనపై ఫోన్‌ట్యాపింగ్ చేయవలసిన అవసరం కేసీఆర్‌కు బిఆర్ఎస్ పార్టీకి లేదని ఇది కవ్వంపల్లి గ్రహించాలని సూచించారు. పూటకో పార్టీ మార్చే మీలాంటి వాళ్లపై ఫోన్ ట్యాపింగ్ చేస్తే బిఆర్ఎస్‌కు వచ్చేదేమిటని ప్రశ్నించారు. కెసిఆర్‌ను నిందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఆడుతున్న నాటకం అన్నారు. ఎమ్మెల్యే అయినా తక్కువ వ్యవదిలోనే అరాచకాలకు పాల్పడుతూ నియోజకవర్గంలో ఒక టూరిస్ట్ ఎమ్మెల్యేగా అయ్యాడని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ అధికారంలో లేకున్నా ప్రజల్లో కేసీఆర్ పై అభిమానం ఉంది కాబట్టి దాన్ని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఫోన్ ట్యాపింగ్ కేసును ముందు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రభుత్వంలోని అనేక అంశాల పై వివిధ సందర్భాలలో ప్రత్యేక అధికారులు మాత్రమే చేస్తారని ప్రభుత్వానికి సంబంధం ఉండదని పేర్కొన్నారు. గతంలో ఇటువంటివి ఎన్నో జరిగాయని కానీ నాలుగు నెలల కింద అరెస్ట్ అయిన ప్రణీత్రావు, భుజంగరావు పై ఇటువంటి స్టేట్మెంట్ తీసుకోకుండా వాళ్ళు నిజాలు చెప్తే నమ్మకుండా కస్టడీలో పెట్టుకుని బలవంతంగా ఈ నాయకుల పేర్లు ఎటువంటి ఆధారాలు కూడా లేకుండా చేస్తున్న అభియోగాలని అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారని ముందు ముందు రోజుల్లో రేవంత్ రెడ్డి కేసు సుప్రీంకోర్టులో ట్రైయల్ లో నడుస్తుండగా ఎక్కడ జైలు పాలౌతాననే ఉద్దేశంతో ఈ ఫోన్ ట్యాపింగ్ అనేది రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చాడని అన్నారు.మీ అనుచరులు డబ్బు కోసం ఒక దళితుడికి చేసిన ఫోన్ కాల్ రికార్డు సామాజిక మాధ్యమాల్లో మారుమోగుతుందని దీనిపై విచారణ ఎందుకు జరపలేదని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలపై బిఆర్ఎస్ నాయకుల పై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని,సభలలో ప్రోటోకాల్ ఇవ్వకుండా అవమానిస్తున్నాడని, కవ్వంపల్లి దగ్గర నుండి గాని,అతని అనుచరుల దగ్గర నుండి గాని బెదిరింపు కాల్స్ వస్తే భయపడవద్దని, నియోజకవర్గంలో వ్యాపారం చేయాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, జిల్లా నాయకులు పొన్నం అనీల్ గౌడ్, నాయకులు పిట్టల మధు,రామంచ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలి
### ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్) :** నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే డీలర్లకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నకిలీ విత్తనాల నివారణ పై అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నివారణకు కట్టుబడి ఉన్నదని రైతులకు నష్టం వాటిల్లకుండా అండగా ఉండాలని తెలిపారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి ,మట్టయ్య శ్రీనివాసరావు, సిఐలు, ఎస్సైలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి
## ప్రత్యేక హెూమాలు



**అల్వాల్, మే 29 (నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకత చె ఆ మధ్యన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి శుభ బుధవారం ప్రత్యేక హెూమాలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భూ స్థల సేకరణ కొనసాగుతున్నది దానికి భక్తుల సహకారం ఎంతైనా అవసరం ఉందని ఆయన భక్తుల తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయాలని కోరారు. భక్తులపాలిట కొంగుబంగారమై భక్తుల సర్వాభిష్టాలను నెరవేర్చు తు స్వామి దర్శనం తో సకల శ్రేయస్సు కలుగుతాయని ఆరోగ్యము ఐశ్వర్య అభివృద్ధి కీర్తి ప్రతిష్టలు వ్యాపార అభివృద్ధి మనశాంతి దొరుకుతుందని ఆయన తెలియపరిచారు అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్న ప్రసాదం ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు దేవాలయంలో మరియు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర జూబ్లీహిల్స్ లోని బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని విరాళాలు అందజేయ భక్తులు అన్న ప్రసాద ట్రస్టును సంప్రదించాలని భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికత నిత్యజీవితంలో అలవరచుకోవాలి



**మహేశ్వరం, మే 29 (నినాదం న్యూస్):** ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ సైదాబాద్ మండలం పరిధిలోని తన సొంత గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ గ్రామం అందుగుల మండలం మాడుగుల రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రాజు, జగన్, వెంకటయ్య, వెంకటయ్య స్థానిక భక్తులతో శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి ప్రథమ వార్షికో త్సవం ఆహ్వానం పత్రికను అందజేశారు. స్వస్తి శ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ మాస బహుళ దశమి శనివారం జూన్ 1న అందుగుల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ప్రతినిక వార్షికోత్సవ మహెూత్సవం అత్యంత వైభవంగా జరుగనున్నది. మహెూ త్సవం విశేష కార్యక్రమాలు అఖండ దీపారాధన గణపతి పూజ పుణ్య వానావచనం ఉదయం 10 గంటలకు స్వామివారి పంచామృతం అభిషేకం సింధూర లేపనం అగ్ని ప్రతిష్ట నవగ్రహ హెూమములు శ్రీ సీతారామ కళ్యాణం అనంతరం మహా మంగళహారతి సాయంత్రం స్వామివారి ఊరేగింపు ఆదివారం రోజున ఉదయం బొంద్రాయి బోనాలు జరుగును న్నాయి స్వామి వారి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... భక్తులందరూ ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత సాధ్యమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధ లతో అలవర్చుకోవాలని అన్నారు. దినదిన అభివృద్ధి మానవులు నిజాయితీగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఎండాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్వామి వారి ఆశీర్వాదంతో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దలు అభిమానులు భక్తులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## అధిక ధరకు పత్తి విత్తనాలు అమ్మకం!
### ఫిర్యాదులు చేసిన స్పందించని అధికారులు!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల ప్యాకెట్లను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా ధరలకు అమ్ముతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి బ్రాండెడ్ విత్తనాలు కావాలంటే నాసిరకం విత్తనాలను కొంటేనే రైతుల అడిగిన బ్రాండ్ విత్తనాలను అది కూడా ఎక్కువ ధర తీసుకొని ఇస్తున్నారు. ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువ ధరకు విత్తనాలను, అమ్మితే,ప్రశ్నించిన రైతులకు విత్తనాలు ఇవ్వడం లేదు. ఇంకో 10 రోజులలో విత్తనాలు రైతులు విత్తుకు%శీ%టారు.ఎక్కడ వెనుకబడి పోతామో అన్న భయంతో రైతులు ఎక్కువ ధరను చెల్లించి విత్తనాలను ఖరీదు చేస్తున్నారు. రైతుల అవసరాలను విత్తన దుకాణదారులు క్యాష్ చేసుకుంటున్నారు. కాగా జిల్లా కలెక్టర్ విత్తన దుకాణదారులతో గతంలోనే సమావేశం ఏర్పాటు చేసి, దుకాణదారులు నాసిరకం, కల్తీ, అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి లైసెన్సులు రద్దు చేస్తామని కూడా తెలిపారు. జిల్లా కలెక్టర్ మాటలనే భేఖాతారు చేస్తూ, దుకాణదారులు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విత్తనాలను అమ్ముతున్నారు. బొహటంగానే ఎక్కువ ధరలకు విత్తనాలు అమ్ముతున్న, వ్యవసాయ శాఖ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రైతులు ఈ విషయమై పలు ఫిర్యాదులు చేసిన స్పందించకుండా కుంటి సాకులు చెబుతూ విత్తన దుకాణదారులతో కుమ్మక్క రైతుల నుండి కోట్ల రూపాయలు దోచు కుంటున్నారు. జిల్లాలో సరిపడా విత్తన పాకెట్లు ఉన్న రైతులు కోరే కొన్ని బ్రాండ్ విత్తన పాకెట్లను కృతిమంగ కొరతను సృష్టించి ఎమ్మార్పీ 864 రూపాయలు ఉంటే రూపాయలు 1350 నుండి రూపాయలు 2000వరకు ధరలకు అమ్ముతున్నారు. బిల్లులు మాత్రం ఎమ్మార్పీ దరవేయిస్తూ మిగతా డబ్బులకు సంబంధించి ఎటువంటి రసీదులు ఇవ్వడం లేదు. రైతులకు ఎటువంటి బిల్లులు కాకుండా సరైన ఆధారాలు లేకుండా దుకాణదారులపై చర్యలు తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విత్తన దుకాణదారులకు వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా వత్తాసు పలుకుతున్నారు. ఈ విషయమై జాదవ్ ప్రకాష్ అనే రైతు అధిక ధరలకు తీసుకుంటున్న విషయమై ఫిర్యాదు చేసిన ఆ వ్యాపారులపై చర్యలు తీసుకోకుండా వ్యవసాయ శాఖ అధికారులు తాత్సరం చేస్తున్నారు. పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముతున్నారు అన్న విషయమై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ను ప్రశ్నించగా, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకునే అవకాశం లేదని అన్నారు. అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్నారని వాళ్ళ ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దుకాణదారులను ఆధారాలు లేకుండా వారిపై చర్యలు తీసుకునే అవకాశం లేదని, తగిన ఆధారాలతో వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జిల్లామైనింగ్ ఏడీపై ఓ సామాజిక కార్యకర్త ఫిర్యాదు...

**పాలేరు మే 29(నినాదం న్యూస్):**1952 యాక్ట్ ప్రకారం నేలకొండపల్లి కూసుమంచి తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలాలలో గ్రానైట్ క్వారీలు కంకర మిల్లులు నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంపై నేలకొండపల్లి మండలానికి చెందిన ఓ సామాజిక కార్యకర్త జిల్లా మైనింగ్ శాఖ ఏడికి సమాచార నిమిత్తం సమాచార హక్కు ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ సుమారు రెండు నెలల సమయం గడుస్తున్నా పూర్తి స్థాయిలో సమాచారం అందలేదనే నెపంతో గతనాలుగు రోజుల క్రితం రాష్ట్ర సూపరిండెంట్ ఆఫ్ మైనింగ్ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయంలో కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. 1952 యాక్టు ప్రకారం పాలేరు నియోజకవర్గం లోపలు మండలాలలో మైనింగ్ క్వారీలు కంకర మిల్లులు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయనే ఆరోపణలు విస్తృతంగా ఉన్నాయి. ఆయా మండలాలలో మనుగడలో లేని క్వారీల గుంటలను లోయలను చదువును చేయలేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అయిపోయిన తర్వాత యధావిధిగా వదిలేసి మరో కొత్త చోట గనుల అన్వేషణ చేశారని సంబంధిత అధికారులు సైతం నేటికీ పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మనుగడలో లేని క్వారీలలో భూమిని యధావిధిగా చదును చేసి జంతు పశునష్టం ప్రాణ నష్టం జరగకుండా నిర్దిష్టంగా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ కొందరు లీజు దారులు నిర్లక్ష్యంగా వదిలేశారని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా నేలకొండపల్లి మండలంలో ఓక్వారీ యజమాని క్వారీ నిర్వహించడం వల్ల అత్యంత ప్రమాద ఫలితంగా విద్యార్థులు గడపాల్సి వస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. నిత్యం భారీ శబ్దాలతో పేలుళ్లతో హాస్టల్ పరిసరాలు పరిసర గ్రామాలు మారుమోగుతున్న గాని సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. కాగా మండలంలో ప్రధాన వ్యవసాయ పంట అయిన చెరుకును సైతం ఈ క్వారీల రోడ్లు ద్వారా రవాణా చేస్తుంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పరిసర గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. పెద్ద పెద్ద లోయలు రాళ్ల కుప్పలతో నిత్యం ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు అంటున్నారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా క్వారీల నుండి ఓవర్ లోడ్ తో లారీలు రోడ్లను గుల్ల చేస్తున్న సంబంధిత పంచాయతీరాజ్ రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవ డం కమిషన్ల కక్కుర్తే ప్రధాన కారణమని పలువురు గుసగుస లాడుతున్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు కంకర మిల్లులు క్వారీలు కలిపి 130 వరకు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. క్వారీలు కంకర మిల్లుల కార్యకలాపాలపై అడుగగా వివరాలు అందజేయడం లేదని బాధితులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గ్రానైట్ క్వారీలు కంకర మిల్లులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతా ..



**మహేశ్వరం, మే 29 (నినాదం న్యూస్)** మహేశ్వరం నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని కొత్తగా నిర్మిస్తున్న ఇంటర్ గ్రేట్ మార్కెట్ యాడ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి మాట్లాడారు... కాంట్రాక్టర్ కు రావలసిన పెండింగ్ బిల్స్ తొందరగా వచ్చేలా కృషి చేస్తానని ఈ ఇంటర్ గ్రేట్ మార్కెట్ పనుల్నిఎన్నికల కోడ్ అయిపోగానే ప్రజలకు సమస్య తలెత్తకుండా పూర్తిచేసి అందుబాటులో తేవాలని కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రవి నాయక్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు జిల్లెల్ల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ స్నేహ సురేష్ బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ నిమ్మగూడెం శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ లు శేఖర్ రెడ్డి భూమి యాదగిరి శ్రీలత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు బ్లాంకెట్లు,
## బెడ్ షీట్లు పంపిణీ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో మ్యాన్ కైండ్ ఫార్మా ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు బుధవారం బెడ్ షీట్లు,బ్లాంకెట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమాన్ని శృంగేరి ఆస్థాన ప్రతినిధి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి నేతృత్వంలో మాన్ కైండ్ ఫార్మా ప్రతినిధుల చేత మీదుగా వృద్ధులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతు అనాధలైన తమను గుర్తించి వివిధ రకాల వస్తువులు అందజేయడం అభినందనీయం అన్నారు.నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ వృద్ధాశ్రమం నిర్వాహకులు పుల్లూరు సత్తయ్య,నాయకులు వెంకట నరసయ్య,వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెద్ది రాజేందర్,అంతర్జాతీయ ఉపాధ్యక్షులు రేణిగుంట శ్రీనివాస్,వృద్ధాశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగిస్తే చర్యలు తప్పవు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్) :** అనుమతులు లేకుండా, నిబంధనలను పాటించకుండా ప్రజారోగ్యానికి నష్టం కలిగిస్తే చర్యలు తప్పవని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు వైద్యులు ఎం .శేషు మాధవ్ హెచ్చరించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు మెడికల్ క్లినిక్ లను తనిఖీ చేశారు. మాట్లాడుతూ ఎలాంటి విద్యార్హతలు లేకుండా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను మెడికల్ క్లినికల్ గా మార్చి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోతాదుకు మించి యాంటీబయాటిక్స్ ఇస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తిస్తే సహించబోమని తెలిపారు. నిబంధనలను పాటించాలని లేకుంటే ఎన్ .ఎం .సి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఆయన వెంట తెలంగాణ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి .నరేష్ సిబ్బంది ఇతరులు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
### టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కే తిరుపతి రెడ్డి



**జమ్మికుంట, మే 29 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి యొక్క ముఖ్య డిమాండ్ అయిన హెల్త్ కార్డు, నివేషణ స్థలాలు, రైల్వే పాసులను పునరుద్దించలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫోర్త్ స్టేట్ అని చెప్పుకునే జర్నలిస్టులకే రక్షణ లేకుండా పోతుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే కలం కార్మికులకు గుర్తింపు లేకుండా పోతుందని అన్నారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టిడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, ప్రధాన కార్యదర్శి అయిత రాదా కృష్ణ, భూపతి సంతోష్, అరికెళ్ల భానుచందర్ ఏబుసి సంపత్, సుధాకర్, ఖాజా ఖాన్, రామంచ రాజేందర్ అంబాల శ్రీరామ్ కొక్కుల శ్రీరాములు అంబాల రాజు పెద్ది సంతోష్ రెండ్ల దేవేందర్ రచ్చ రవి కృష్ణ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# కొలతలు జరిపి తమ భూమి తమకు అప్పగించాలి...
### శ్రీ వాసవి ఓల్డేజ్ హెూమ్ నిర్వాహకులు..



**బెల్లంపల్లి మే 29 (నినాదం న్యూస్)** శ్రీ వాసవి ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులకు అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుదాకలాన్ గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్149/1/1/1/1 శ్రీ వాసవి ఓల్డ్ ఏజ్ హెూమ్ పేరిట స్థలం కొనుగోలు చేసి భూమిలో ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్మాణం చేసి వృద్ధులకు సేవ చేయాలనుకున్న నిర్వాహకులకు ఎప్పటికప్పుడు కొంతమంది వలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బుదాకలాన్ గ్రామ పంచాయతీలో 20గుంటల స్థలాన్ని శ్రీ వాసవి ఓల్డ్ ఏజ్ హెూమ్ పేరిట కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రెవెన్యూ,సింగరేణి వారి వలన ఈ స్థలం విషయంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,ఈ మేరకు తాము హైకోర్ట్ నుండి రెవిన్యూ శాఖకు తమ స్థలం కొలిచి ఇవ్వాలని నోటీసులు ఇచ్చినప్పటికీ సర్వే చేసి తమ భూమి తమకు అప్పచెప్పడం లేదని నిర్వాహకులు మంచాల రత్నాకర్,సముద్రాల రామయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ చేను రవి కుమార్ మాట్లాడుతు శ్రీ వాసవి ఓల్డ్ ఏజ్ చారిటబుల్ ట్రస్ట్ వారు వృద్ధులకు సేవ చేయాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న పట్టా భూమిలో ఓల్డ్ ఏజ్ నిర్మాణం కోసం పనులు చేపడుతున్న తరుణంలో ఏర్పడిన ఇబ్బందులకు హైకోర్టు నుండి వచ్చిన నోటీస్ లను రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి వారి భూమి వారికి అప్పగించాలని లేనియెడల న్యాయం కోసం తిరిగి హైకోర్ట్ కు వెళ్తామని అన్నారు.

# అవని

## వేసవిలో మద్యం ఎందుకు తాగకూడదు.. అసలు విషయం తెలిస్తే షాకవుతారు!



వేసవి కాలంలో మద్యపానానికి దూరంగా ఉండటం మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇది చాలా ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. ఆల్కహాల్ ఒక మూత్రవిసర్జన పదార్థం.ఇది శరీరం నుండి అదనపు నీటిని తొలగిస్తుంది. శరీరానికి ఇప్పటికే వేడిలో ఎక్కువ నీరు అవసరం, ఆల్కహాల్ తాగడం వల్ల డీహైడ్రేషన్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**హీట్ స్ట్రోక్ ప్రమాదం:** వేసవిలో సహజంగానే శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది. హీట్ స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**వాసోడైలేషన్:** ఆల్కహాల్ రక్త నాళాలను విడదీస్తుంది. చర్మం ఉపరితలంపై రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. ఇది అంతర్గత శరీర వేడిని తప్పించుకోవడానికి కారణమవుతుంది. మీకు అసౌకర్యంగా అనిపించవచ్చు. అలాగే ఆల్కహాల్ మీరు వేడిగా ఉన్నారని గ్రహించే శరీర సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఒక వ్యక్తికి వేడి నిజమైన భావం ఉండదు. తన స్వంత భద్రతను చూసుకోలేకపోతుంది.

**అలసట:** మద్యం సేవించడం వల్ల అలసట పెరుగుతుంది. శక్తిని తగ్గిస్తుంది. వేడిలో మరింత అసౌకర్యంగా ఉంటుంది.

**జీర్ణక్రియపై ప్రభావం:** వేసవి కూడా జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఆల్కహాల్ దానిని మరింత దిగజార్చుతుంది. ఇది జీర్ణ సమస్యలను పెంచుతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.



## మానసిక ఒత్తిడి వల్ల ఏ వ్యాధులు వస్తాయి? నియంత్రించడం ఎలా?

మానసిక ఆరోగ్యం క్షీణించడం నేటి ప్రధాన సమస్య మారింది. పేలవమైన మానసిక ఆరోగ్యం మానసిక ఒత్తిడితో ప్రారంభమవుతుంది. ఒత్తిడిని సకాలంలో గుర్తించకపోతే, నియంత్రించకపోతే అది మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా పాడు చేస్తుంది.మానసిక ఆరోగ్యం క్షీణించిన తర్వాత మీ ఆలోచన, మానసిక స్థితి, ప్రవర్తన మారడం ప్రారంభమవుతుంది. క్రమంగా వ్యక్తి డిప్రెషన్, యాంగ్జయిటీ వంటి మానసిక వ్యాధులతో బాధపడటం ప్రారంభం అవుతాయి. ఈ సమస్యలు రకరకాల సమస్యలను సృష్టిస్తాయి.చెడు మానసిక ఆరోగ్యం మీ రోజువారీ జీవితంలో పనిలో ఆసక్తి లేకపోవడం, తక్కువ సాంఘికీకరణ, అన్ని సమయాలలో ఒంటరిగా ఉన్న భావన వంటి సమస్యలను కలిగిస్తుంది. తీవ్రమైన సందర్భాల్లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం, ఇతరులకు కూడా హాని కలిగించడం వంటివి చేయవచ్చు. బలహీనమైన మానసిక ఆరోగ్యం మీ మొత్తం శరీరానికి హాని కలిగించవచ్చు. అనేక ఇతర రుగ్మతలకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో దానిని నివారించడం అవసరం. ఇందుకోసం



మానసిక ఆరోగ్యం ఎందుకు క్షీణిస్తుందో ముందుగా తెలుసుకుందాం.

**మానసిక ఆరోగ్యం క్షీణించడానికి కారణాలు ఏమిటి?**

మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని ఘజియాబాద్‌లోని జిల్లా ఆసుపత్రిలోని మానసిక వైద్య విభాగానికి చెందిన డాక్టర్ ఎకె విశ్వకర్మ అంటున్నారు. ఇది చెడిపోయినట్లయితే అది శరీరంలోని అనేక భాగాలను ప్రభావితం చేస్తుంది. మానసిక ఆరోగ్యం క్షీణించడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇది ఆందోళన, భయాందోళనలతో మొదలవుతుంది. మెదడులోని న్యూరోట్రాన్స్మిటర్లు, రసాయనాల కార్యకలాపాల్లో అధిక పెరుగుదల లేదా తగ్గుదల కారణంగా ఇది సంభవిస్తుంది. మెదడు గాయాలు మానసిక స్థితిని కూడా దెబ్బతీస్తాయి. ఇది కాకుండా, జీవితంలో ఏదైనా పెద్ద బాధాకరమైన సంఘటన, కుటుంబ సంబంధాలలో సమస్యలు, ఉద్యోగం కోల్పోవడం, ప్రత్యేక వ్యక్తి నుండి విడిపోవడం, డ్రగ్స్ వంటి వ్యసనాలు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల ఎలాంటి వ్యాధులు
మానసిక ఆరోగ్యం క్షీణించడం ఒక వ్యక్తి మానసిక వ్యాధులకు గురవుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది అధిక రక్తపోటు సమస్యకు దారితీస్తుంది. ఇది నేరుగా గుండెను ప్రభావితం చేస్తుంది. గుండెపోటుకు దారితీస్తుంది. పేద మానసిక ఆరోగ్యం కూడా సరైన నిద్రను నిరోధిస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.
మానసిక ఆరోగ్యాన్ని ఎలా సరిగ్గా ఉంచుకోవాలి?
రోజూ వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది.
ధ్యానం చేయండి
మీ రోజువారీ పనిని ప్లాన్ చేయండి
మీకు ఏదైనా సమస్య ఉంటే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకోండి
ఫోన్ వాడకాన్ని తగ్గించండి
రాత్రి పడుకోవడానికి 1 గంట ముందు ఫోన్ ఉపయోగించవద్దు
మీ ఆహారం పట్ల శ్రద్ధ వహించండి

## యువతలో పెరుగుతున్న బ్రెయిన్‌స్ట్రోక్

నేటి కాలంలో గుండెపోటు మాదిరిగానే బ్రెయిన్ స్ట్రోక్‌లు కూడా పెరుగుతున్నాయి. గతంలో వృద్ధులు ఈ వ్యాధి బారిన పడేవారు. కానీ నేటి జీవన శైలి కారణంగా యువత కూడా దీని బారిన పడుతున్నారు.గత రెండు దశాబ్దాలలో యువతలో బ్రెయిన్ స్ట్రోక్ సంభవం సుమారు 15 శాతం పెరిగింది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ జరిపిన అధ్యయనంలో ఈ సమాచారం బయటపడింది. బ్రెయిన్ స్ట్రోక్ ఇప్పుడు 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయసు వారిలో మరింత పెరుగుతోందని ఈ అధ్యయనాలు చెబుతున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ రేటు 2010 నుంచి గణనీయంగా పెరుగుతోంది. %జణజ% నివేదిక ప్రకారం.. గత కొన్ని సంవత్సరాలలో ప్రజల జీవనశైలిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా మారుతూ వచ్చాయి. ప్రకారం పురుషుల కంటే స్త్రీలలో స్ట్రోక్ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంది.



బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం పురుషులలో 7 శాతం ఉంటే, స్త్రీలలో 10 శాతం వరకు ఉన్నట్లు సీడీసీ అధ్యయనాల్లో వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు గత ప్రధాన కారణాలలో బ్రెయిన్ స్ట్రోక్ ఐదవ స్థానంలో ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. చాలా సందర్భాలలో రోగికి దీని లక్షణాలు తెలియక పోవడంతో వైద్యం ఆలస్యంగా అందడంతో మరణాలు పెరుగుతున్నాయి.

**బ్రెయిన్ స్ట్రోక్ ఎందుకు వస్తుంది?**

బ్రెయిన్ స్ట్రోక్‌కు అనేక కారణాలు ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిలో మెదడులో రక్తం గడ్డకట్టడం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ ప్రధాన కారణాలు. మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల రక్త ప్రసరణ సరిగా జరగదు. దీని వల్ల స్ట్రోక్ వస్తుంది. అదేవిధంగా బీపీ పెరగడం వల్ల కూడా మెదడులో ఉండే సిరలపై ఒత్తిడి ఎక్కువై లోపల రక్తస్రావం అవుతుంది. దీనివల్ల పక్షవాతం వస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఎక్కువగా ధూమపానం చేసేవారు, అతిగా మద్యం సేవించే వారు, అనారోగ్యకరమైన జీవనశైలి కలిగి ఉన్నవారు, ఊబకాయం ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అది 18 సంవత్సరాల వయస్సు వారైనా 40 ఏళ్ల వారైనా ఎవరైనా కావచ్చు. కాబట్టి పొగతాగడం, మద్యం సేవించడం వంటివి మానుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు.

స్ట్రోక్ ప్రారంభ లక్షణాలు ఇవే..
మసక దృష్టిమైకం
మాట్లాడటం కష్టం
ఎలా నివారించాలి?
కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం
రోజువారీ వ్యాయామం
బరువును అదుపులో ఉంచుకోవడం
తలనొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించడం

## జిమ్‌లో వ్యాయామం చేసేటప్పుడు చేసే ఈ తప్పులు మీ ఆరోగ్యానికి హానికరం



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి ఈ రోజుల్లో ప్రజలు వ్యాయామం, యోగా, ఉదయం , సాయంత్రం వాకౌట్‌లు కూడా చేస్తారు. కొంత మంది బరువు తగ్గేందుకు, బాడీ బిల్డ్ కోసం జిమ్‌కి వెళ్తుంటారు.అక్కడ చాలా రకాల వ్యాయామాలు చేస్తుంటారు. చాలా మంది జిమ్‌కి వెళ్లి ట్రైనర్ సహాయం తీసుకోకుండానే హడావిడిగా వర్కవుట్ చేయడం ద్వారా తమపై మరింత విశ్వాసాన్ని చూపుతారు. అటువంటి పరిస్థితిలో తెలియకుండా చేసిన చిన్న పొరపాటు వారి ఆరోగ్యానికి చాలా హాని కలిగిస్తుంది. నిపుణుడు ముకుల్ నాగ్‌పాల్ జిమ్‌లో వ్యాయామం చేసేటప్పుడు మీరు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన కొన్ని విషయాలను మాకు చెప్పారు. మీ భద్రతకు ఇది చాలా ముఖ్యం.కొంతమంది జిమ్‌కి వెళ్లిన వెంటనే వ్యాయామం చేయడం ప్రారంభిస్తారు. కానీ ఇలా చేసే పద్ధతి తప్పంటున్నారు నిపుణులు. ఎందుకంటే వ్యాయామాన్ని నేరుగా ప్రారంభించే ముందు, మీకు శరీరంలో అంతర్గతంగా సమస్యలు, తిమ్మిరి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. అందువల్ల, మీరు పని చేసే ముందు మీ శరీరం కాస్త వేడెక్కాల్సి ఉంటుంది. ఇది కండరాలను తెరుస్తుంది. ఇది వ్యాయామ దశలను సరిగ్గా చేయడంలో సహాయపడుతుంది.వ్యాయామ సమయంలో సరైన పద్ధతిని అనుసరించడం చాలా ముఖ్యం. అంటే ఈ సమయంలో మీరు మీ శరీర భంగిమపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీరు తప్పుడు మార్గంలో, భంగిమలో పని చేస్తే, అది మీ శరీరానికి, కండరాలకు హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో వ్యాయామం సరైన మార్గం అలాగే మీ చేతులు, కాళ్ళు, మెడ సరైన భంగిమను నిర్వహించాలి. దీని కోసం, మీరు అతని పర్యవేక్షణలో నిపుణుడు ఇచ్చిన దశలను అనుసరించడం ద్వారా ప్రతి వ్యాయామాన్ని ప్రారంభించాలి.బాడీ బిల్డింగ్ కోసం చాలా సిద్ధం చేసుకుంటారు. చాలా మంది తీవ్రమైన వ్యాయామం చేస్తారు. ఎక్కువ బరువును ఎత్తుతుంటారు. కానీ చాలా బరువులను తొందరపాటుతో ఎత్తకూడదని గుర్తుంచుకోండి. మెల్లమెల్లగా బరువులను ఎత్తుడం అలవాటు చేసుకోవాలి. క్రమంగా ఈ సామర్థ్యాన్ని పెంచుకోండి. ఎందుకంటే అకస్మాత్తుగా, మీ సామర్థ్యం కంటే ఎక్కువ బరువును ఎత్తడం వలన మీకు ఒక రకమైన గాయం, నొప్పి కావడం భారీ నష్టాన్ని కలిగించవచ్చు.ఈ రోజుల్లో జిమ్‌కి వెళ్లే ట్రెండ్ చాలా వేగంగా పెరుగుతోంది. యంగ్ బాడీని నిర్మించుకోవడానికి లేదా బరువు తగ్గడానికి కొందరు అతిగా వ్యాయామం చేస్తుంటారు. కానీ ఇది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అందువల్ల, మీ శరీరానికి కూడా విశ్రాంతి అవసరమని గుర్తుంచుకోండి. అందుకే వ్యాయామం చేయడంతోపాటు మధ్యలో కొంత సమయం విశ్రాంతి కూడా తీసుకోండి. గంటల తరబడి నిరంతరాయంగా పని చేయడం వల్ల మీరు అలసిపోయినట్లు అనిపించవచ్చు. గాయపడవచ్చు. ఇది కాకుండా, అనేక ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది.మీరు వ్యాయామం చేసే ముందు లేదా సమయంలో మీ శరీరంలోని ఏదైనా భాగంలో నొప్పి ఉంటే, మీకు విశ్రాంతి చాలా ముఖ్యం. అందువల్ల, అటువంటి పరిస్థితిలో పని చేయవద్దు. వ్యాయామం చేసేటప్పుడు మీకు నొప్పి అనిపిస్తే, వెంటనే ఆపండి. నిపుణులతో మాట్లాడండి, వారి సలహా తీసుకోండి.

## కోటక్ బ్యాంకు వినియోగదారులకు అలర్ట్..

### సర్వీస్ చార్జీల్లో భారీ మార్పులు..



మన ఆర్థిక లావాదేవీలన్ని బ్యాంకుల ద్వారానే జరుగు తాయి. పొదుపు చేయాలన్నా, వివిధ పథకాలలో పెట్టుబడి పెట్టాలన్నా ఖాతా అనేది చాలా అవసరం. ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు బ్యాంకు ఖాతాలలోనే జమ అవుతాయి.ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పథకాల నుంచి లభించే ప్రయోజనాన్ని కూడా దానిలోనే వేస్తున్నారు. ఆఖరికి ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనం కూడా బ్యాంకు ఖాతాలోనే జమ అవుతుంది.

**అనేక రాయితీలు..**

దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులున్నాయి. వీటితో పాటు పోస్టాఫీసుల్లోనూ ఖాతాలను ప్రారంభించవచ్చు. ప్రజలను ఆకర్షించడానికి ముఖ్యంగా బ్యాంకులు తమ ఖాతాదారులకు అనేక రాయితీలు ప్రకటిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు రుణాదాత అయిన కోటక్ మహీంద్రా బ్యాంకు సేవింగ్స్, శాలరీ ఖాతాలపై రుసుములను సర్దుబాటు చేసింది. ఆ వివరాలను తెలుసుకుందాం.

**మే ఒకటి నుంచి అమలు..**

సేవింగ్స్, శాలరీ ఖాతాలపై రెండు సేవలకు ఛార్జీలను కోటక్ మహీంద్రా బ్యాంక్ సవరించింది. ఇవి మే ఒకటో తేదీ నుంచే అమలులోకి వచ్చాయి. బ్యాంక్ సగటు బ్యాలెన్స్, నగదు, ఏటీఎమ్ లావాదేవీల పరిమితులు, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ వైఫల్యాల కోసం రుసుము, ఉచిత చెక్‌బుక్‌ల పరిమితి కోసం ప్రమాణాలను అప్‌డేట్ చేసింది.

**కీలక మార్పులు ఇవే..**

సగటు బ్యాలెన్స్ ప్రమాణాలకు సంబంధించి.. సంకల్ప్ సేవింగ్స్ ఖాతాకు సంబంధించి సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలలో రూ.2,500 ఉండాలి.రోజువారీ పొదుపు ఖాతాకు.. మెట్రో, అర్బన్ ప్రాంతాలలో రూ.15 వేలు, సెమీ అర్బన్ ప్రాంతాలలోరూ. 5 వేలు, గ్రామాలలో రూ. 2,500 ఉండాలి. ఉచిత నగదు లావాదేవీ పరిమితులు.. రోజువారీ సేవింగ్స్, జీతం ఖాతా, ప్రో సేవింగ్స్, క్లాసిక్ సేవింగ్స్ ఖాతాలకు సంబంధించి ఐదు లావాదేవీలు ఉచితం, అలాగే నెలకు రూ. 2 లక్షలకు పరిమితం చేశారు. ప్రైవీ నియాన్/మాక్సిమా ప్రోగ్రామ్‌లకు ఇప్పుడు ఏడు ఉచిత లావాదేవీలు చేయవచ్చు. రూ. నెలకు 5 లక్షల వరకూ అవకాశం ఉంది.సోలో సేవింగ్స్ ఖాతాకు సంబంధించి ఒక ఉచిత లావాదేవీ, లేదా నెలకు రూ.10 వేలకు తగ్గించారు.ఏటీఎం లావాదేవీల పరిమితులు.. రోజువారీ పొదుపులు, క్లాసిక్ సేవింగ్స్, ప్రో సేవింగ్స్, ఏస్ సేవింగ్స్, ప్రైవీ ప్రోగ్రామ్‌లకు సంబంధించి ఉచిత లావాదేవీల వివరాలు ఇలా ఉన్నాయి.కోటక్ ఏటీఎంలో నెలకు ఏడు, ఇతర బ్యాంకుల ఏటీఎంలలో నెలకు ఏడు, అలాగే కోటక్, ఇతర బ్యాంకులకు ఏటీఎంలలో నెలకు గరిష్టంగా 30 లావాదేవీలు జరపవచ్చు.ఎవిర్ డే శాలరీ, ఎడ్జ్ శాలరీ ఖాతాలకు సంబంధించి కోటక్ ఏటీఎంలలో నెలకు పది లావాదేవీలు చేయవచ్చు.

## ఎల్ఐసీ 2023-24 ఆర్థిక ఫలితాలు: బలమైన వృద్ధి, భవిష్యత్తుపై దృష్టి

**హైదరాబాద్, నినాదం న్యూస్ :** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) 2023-24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు విడుదల చేసింది. అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రగతి సాధించిన ఎల్ఐసీ, పన్ను తర్వాత లాభం రూ.40,676 కోట్లకు పెంచు కుంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 11.78 శాతం అధికం. పాలసీదా రులకు రూ.52,956 కోట్ల భారీ బోనస్ ప్రకటించి, సంస్థ తన ఆర్థిక పటిష్టతను చాటింది. మొత్తం ప్రీమియం ఆదాయం రూ.4,75,070 కోట్లుగా నమోదు కాగా, ఇందులో వ్యక్తిగత బీమా వ్యాపారం నుంచి రూ.3,03,768 కోట్లు (3.76% పెరుగు దల), గ్రూప్ బీమా వ్యాపారం నుంచి రూ.1,71,302 కోట్లు వచ్చాయి. ముఖ్యంగా నాన్-పార్ (Non-PAR) విభాగంలో 104.94 శాతం అనూహ్య వృద్ధి సాధించడం విశేషం.




ఈ సానుకూల ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరుదారులకు ప్రతి షేరుకు రూ.10 చొప్పున డివిడెండ్ (మధ్యంతర ం తుది) ప్రకటించాలని బోర్డు సిఫార్సు చేసింది.అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (AUM) విలువ 16.48 శాతం పెరిగి రూ.51,21,887 కోట్లకు చేరడం, సాల్వెన్సీ నిష్పత్తి 1.98కి పెరగడం కూడా ఎల్ఐసీ పటిష్టమైన ఆర్థిక స్థితికి నిదర్శనాలు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఛైర్‌పర్సన్ సిద్ధార్థ్ మొహంతి మాట్లాడుతూ, "గత సంవత్సరంలో ఎల్ఐసి ఉత్పత్తుల కలగలు పులో మార్పులు చేసి, లాభాల మార్జిన్ పెంచుకునే దిశగా కృషి చేశామని తెలి పారు. ఇప్పుడు తమ మార్కెట్ వాటాను మరింత పెంచుకునే దిశగా, డిజిటల్ పరివర్తన, డిస్ట్రిబ్యూషన్ ఛానల్‌ల విస్తరణ వంటి వ్యూహాత్మక చర్యలు తీసుకుం టున్నాని చెప్పారు. ఈ ఏడాది తమ టాప్ లైన్ వృద్ధి మరింత పుంజుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. మొత్తంగా ఎల్ఐసీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రగతి సాధించిందనీ, భవిష్యత్తులో మరింత వృద్ధి సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

### రూ. 8 వేలతో..

## రూ. 25లక్షలు సంపాదించే అవకాశం

ఈ లెక్క చూడండి ఆశ్చర్యపోతారు..
ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ పొదుపు మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఎంతో కొంత మొత్తాన్ని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో పెట్టుబడి పథకాలకు డిమాండ్ పెరుగుతోంది. మార్కెట్లో అనేక రకాల పథకాలు అందుబాటులో ఉన్నా.. ఎక్కువ శాతం మంది పోస్టాఫీసులు, జాతీయ బ్యాంకుల్లోనే తమ పెట్టుబడి సురక్షితంగా ఉంటుందని భావిస్తున్నారు. వీటి ప్రభుత్వ మద్దతు ఉంటుందన్న భావన వారిలో ఎక్కువగా ఉంటోంది. వడ్డీ కాస్త తక్కువైనా తమ పెట్టుబడికి గ్యారంటీ రాబడి రావాలని, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నారు. మీరు ఇలాంటి ఆలోచనలోనే ఉంటే మీకో మంచి పథకం అందుబాటులో ఉంది. అది పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఈ పథకాన్ని అన్ని పోస్టాఫీసులు, అన్ని బ్యాంకులు అందిస్తున్నాయి. వాటిల్లో దేశంలోని అతి పెద్ద రుణ దాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఓ ప్రత్యేకమైన పీపీఎఫ్ పథకాన్ని అందిస్తోంది. దీనిలో మీరు రూ. 8,000 చొప్పున పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయానికి రూ. 25.24లక్షలు వస్తుంది. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..




**ఎస్బీఐ స్పెషల్ పీపీఎఫ్ స్కీమ్..**

ఎస్బీఐ అందిస్తున్న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. దీనిలో మీరు మీరు చాలా కాలం పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ పథకం కింద బ్యాంకు మంచి వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని అందిస్తోంది. ఈ పథకంలో మీ పెట్టుబడి మొత్తం 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. ప్రస్తుతం, ఈ పీపీఎఫ్ పథకంలో 7.1 శాతం వడ్డీని అందజేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు వడ్డీ రేట్లను సవరిస్తూనే ఉంటుంది.

**500తో పెట్టుబడిని ప్రారంభించవచ్చు..**

ఈ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్‌లో ఏటా కనీసం రూ. 500, గరిష్ఠంగా రూ. 1.5 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. ఇక్కడ మీరు మీ పిల్లల భవిష్యత్తును భద్రపరచడానికి వారి పేరు మీద కూడా పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో, దానిపై వచ్చే వడ్డీ కూడా సెక్షన్ 10 కింద పన్ను పరిధికి దూరంగా ఉంటుంది.

**ఆన్‌లైన్‌లో ఖాతా తెరవవచ్చు..**

ప్రస్తుతం, 15 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఈ పీపీఎఫ్ ??పథకంలో 7.1 శాతం వార్షిక వడ్డీ అందిస్తున్నారు. బ్యాంకుతో పాటు, మీరు పోస్టాఫీసులో కూడా పీపీఎఫ్ ఖాతాను తెరవవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తన కస్టమర్లకు ఆన్‌లైన్ ఖాతా తెరిచే సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. మీరు మీ సేవింగ్స్ ఖాతా సహాయంతో దీన్ని తెరవవచ్చు. దీని కోసం మీరు బ్యాంకు శాఖకు వెళ్లవలసిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో మీ ఖాతాలోకి లాగిన్ చేయడం ద్వారా మీరు దీన్ని తెరవవచ్చు.

**నెలవారీ రూ.8000 పెట్టుబడితో..**

స్టేట్ బ్యాంక్ ఈ ప్రత్యేక పథకంలో మీరు ప్రతి నెలా రూ. 8000 పెట్టుబడి పెడితే, మీరు లక్షల విలువైన నిధులను సేకరించవచ్చు. లెక్కల ప్రకారం, నెలకు రూ. 8000 డిపాజిట్ చేయడం ద్వారా, ఒక సంవత్సరంలో రూ. 96,000 జమ అవుతుంది. 15 సంవత్సరాలలో మొత్తం డిపాజిట్ మొత్తం రూ.14,40,000 అవుతుంది. డిపాజిట్ చేసిన ఈ మొత్తానికి 7.1 శాతం వడ్డీ ఇవ్వబడుతుంది. కాబట్టి లెక్క ప్రకారం మెచ్యూరిటీలో రూ.25,24,544 ఫండ్ సిద్ధంగా ఉంటుంది. మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం రూ. 14,40,000 కాగా మీకు రూ. 10,84,544 వడ్డీ లభిస్తుంది.

# మార్కెట్

## ఆ బ్యాంకులో ఎఫ్‌డీలపై ఏకంగా 8.25శాతం వడ్డీ..

ఫిక్స్ డ్ డిపాజిట్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. సురక్షిత పెట్టుబడి మార్గం కావడం, స్థిరమైన వడ్డీ రేటుతో కచ్చితమైన రాబడికి హామీ ఇస్తుండటంతో అందరూ వీటిల్లో విరివిగా పెట్టుబడులు పెడుతున్నారు.ఈ క్రమంలో ప్రముఖ ప్రైవేటు బ్యాంకుల్లో ఒకటైన ఇండస్ ఇండ్ బ్యాంక్ తన ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు సవరించింది. రూ. 2కోట్ల కంటే తక్కువ మొత్తాలపై ఏకంగా 8.25శాతం వరకూ వడ్డీ రేటు అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త వడ్డీ రేట్లు 2024, మే 27 నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ బ్యాంకులో వడ్డీ రేట్ల పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**సాధారణ పౌరులకు వడ్డీ రేట్లు..**

ఇండస్ ఇండ్ బ్యాంకులో సాధారణ పౌరులకు 3.50శాతం నుంచి 7.99 శాతం మధ్య వడ్డీ రేట్లు ఉంటాయి. వారి డిపాజిట్ల కాల వ్యవధి ఏడు రోజుల నుంచి 10 ఏళ్ల మధ్య వారికి ఈ వడ్డీ రేటు వర్తిస్తుంది. అత్యధిక వడ్డీ రేటు 7.99శాతం కాగా ఇది 15 నెలల నుంచి 16 నెలల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు అలాగే 30 నెలల నుంచి 31 నెలల మధ్య మెచ్యూరిటీ సాధించే డిపాజిట్లకు ఈ అధిక వడ్డీ 7.99శాతం వడ్డీ రేటు వర్తిస్తుంది.కాగా ఏడు రోజుల నుంచి 30 రోజుల కాల వ్యవధితో వచ్చే ఫిక్స్ డ్ డిపాజిట్లపై 3.50శాతం వడ్డీ రేటు వస్తుంది.31 రోజుల నుంచి 45 రోజుల కాల వ్యవధితో వచ్చే ఫిక్స్ డ్ డిపాజిట్లపై 3.75శాతం వడ్డీ రేటు ఇస్తారు.46 రోజుల నుంచి 120 రోజుల కాలవ్యవధితో వచ్చే డిపాజిట్లపై 4.75శాతం వడ్డీ రేటు అందిస్తారు.121 రోజుల నుంచి 180 రోజుల కాల వ్యవధితో వచ్చే ఎఫ్డీలపై బ్యాంకు 5శాతం వడ్డీ రేటు అందిస్తుంది.181 రోజుల నుంచి 210 రోజుల మధ్య మెచ్యూరిటీ సాధించే ఎఫ్డీలపై 5.85శాతం వడ్డీ రేటు లభిస్తుంది.
211 రోజుల నుంచి 269 రోజుల కాల వ్యవధితో వచ్చే ఎఫ్డీలపై 6.10శాతం వడ్డీ రేటు బ్యాంకు అందిస్తుంది.270 రోజుల నుంచి 354 రోజుల మధ్య మెచ్యూరిటీ సాధించే డిపాజట్లపై 6.34శాతం వడ్డీ రేటు లభిస్తుంది.355 రోజుల నుంచి 364 రోజుల కాలవ్యవధితో వచ్చే ఎఫ్డీలపై 6.50శాతం వడ్డీ రేటు లభిస్తుంది.12 నెలల నుంచి 15 నెలల మధ్య 7.75శాతం వడ్డీ రేటు లభిస్తుంది.అలాగే రెండేళ్ల కన్నా ఎక్కువ 61 నెలల కన్నా తక్కువ రోజుల్లో మెచ్యూరిటీ సాధించే డిపాజిట్లపై 7.25శాతం వడ్డీ రేటు లభిస్తుంది.61 నెలల కన్నా ఎక్కువ కాలానికి ఉండే డిపాజిట్లపై 7శాతం, 5 ఏళ్ల ట్యాక్స్ సేవర్ స్కీమ్ లో 7.25శాతం వడ్డీ రేటు లభిస్తుంది.

**సీనియర్ సిటిజెన్ వడ్డీ రేట్లు..**

సీనియర్ సిటిజెన్స్ కు సాధారణ పౌరుల కన్నా ఎక్కువ వడ్డీ రేటు లభిస్తుంది. కనీసం 0.50శాతం ఎక్కువ వడ్డీ లభిస్తుంది. రూ. 2కోట్ల కంటే తక్కువ మొత్తంలో చేసే డిపాజిట్లపై కొత్త వడ్డీ రేట్లను పరిశీలిస్తే 4శాతం నుంచి 8.25 శాతం వరకూ వడ్డీ రేట్లు ఏడు రోజుల నుంచి 10 ఏళ్ల కాల వ్యవధితో ఉండే ఎఫ్డీలపై అందుతుంది. అతి తక్కువ వడ్డీ రేటు ఏడు రోజుల నుంచి 14 రోజుల వరకూ చేసే డిపాజిట్లపై 4శాతం ఉంటుంది. అదే సమయంలో అత్యధిక వడ్డీ రేటు 12నెలల నుంచి 16 నెలల కాల వ్యవధితో చేసే ఎఫ్డీలపై 8.25శాతం ఉంటుంది.



# విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ,మే 29(నినాదం న్యూస్):**పత్తి విత్తనాలను ఘరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పి) కంటే అధికధరలకు అమ్ముతున్నారన్న విషయమై పలు ఫిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, బుధవారం రోజున జిల్లా కేంద్రం లోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తీసుకంటామని హెచ్చరించారు.సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు,విత్తనదుకాణదారులు కుమ్ముక్కై,ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ డబ్బులు తీసుకుంటూ,బిల్లులు మాత్రం ఎంఆర్‌పి ధరల ప్రకారం ఇస్తున్నారు. దుకాణాదారులు పలు జాగ్రత్తలు తీసుకుం టూ,చట్ట ప్రకారం,సరైన విదంగాఉన్నట్లు, రికార్డులు ఉంటాయి.కానీ రైతుల వద్ద నుండి అధికంగా డబ్బులు వసులు చేస్తున్నారు. ఈవిధంగా ఉన్నతదికారులు ఆకస్మిక తనిఖీలు చేపడితే, విత్తన దుకాణ దారులు చేస్తున్న మోసాలు బహిర్గతం అవుతాయిని రైతులు తెలుపుతున్నారు. జిల్లా కలెక్టర్ విత్తన దుకాణాలను తనిఖీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి



**మంథని, మే 29 (నినాదం న్యూస్):** మంథని మున్సి పల్ పరిధిలోని లైబ్రరీ ఏరియాలో గత వారంరోజుల నుండి లోవోల్టేజ్ కారణంగా కరెంటు ఉపకంణాలు సరిగా పనిచేయడం లేదని గౌడ కులస్తులు సబ్ఇంజ నీర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ లోవొల్టేజ్ కారణంగా కూలర్లు పనిచేయక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఆరు నెలల కిందట ట్రాన్స్ఫార్మర్ మంజూరు అయినా కూడా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంజూరైన కొత్త ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే ఆమర్చాలని కోరినట్టు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ...



**మంథని మే 29 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఒడెడ్, ముత్తారం గ్రామాలలో ని ఎరువుల దుకాణాలను బుధవారం ఏవో చిందం శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎరవుల దుకాణాలలో లైసెన్స్ స్టాక్ రిజిస్టర్, విత్తన ఇన్ వాయిస్ ను పరిశీలించినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేయొద్దని సూచించారు. అదే విదంగా పలు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. అయన వెంట హెడ్ కానిస్టేబుల్ మధునయ్య ఉన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజలకు మంచినీళ్ళు ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** కలెక్టరేట్ ప్రాంగణం లో వేసవికాలం దృష్ట్యా ప్రజలకు తాగు నీరు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయ కులు డిమాండ్ చేశారు. బుదవారం వారు కలెక్టరేట్ ప్రాంగణంలో మాట్లాడుతు వివిధ పనుల నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని అధికారులను కలిసి తమ గోడు వినిపించుకోవడానికి ప్రతి రోజు వచ్చే వందల మంది ప్రజల కోసం అధికారులు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.అన్ని జిల్లా కార్యాలయాలు ఒకే చోట ఉండ డంతో ఎంతో ఆశతో ప్రజలు ఇక్కడికి వస్తుంటారని, వచ్చిన ప్రజలు ఎండ తీవ్రతకు దాహం తీర్చుకోవడం కోసం వారికి ఒక్క గ్లాస్ మంచినీళ్ళు కూడ దొరకడం లేదని తెలిపారు.వివిధ శాఖల కార్యాలయాల్లో అక్కడి అధికారుల కోసం,సిబ్బంది కోసం మాత్రం చల్లటి నీళ్ల క్యాన్ లు తెచ్చుకొని రహస్యంగా తాగుతు న్నారని,కాని దాహం వేసిన ప్రజలు మంచినీళ్ళ కోసం కార్యాలయం మొత్తం తిరిగి,తిరిగి చివరికి కలెక్టరేట్ ప్రాంగణం లో పార్క్ కు వాడే బోర్ నీళ్ళను తాగుతున్నారని,మరి కొంత మంది మెయిన్ రోడ్డు వరకు వెళ్లి నీళ్ళు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,అధికా రులు ప్రజలకు మంచినీళ్ళ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి,నాయకులు దూలం శ్రీనివాస్,బోడెంకి చందు బాధితులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడల్లో రాణించిన

# కానిస్టేబుల్ సమ్మయ్య

### ఘనంగా సన్మానించిన పోలీస్ అధికారులు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ పూదరి సమ్మయ్య విధులతోపాటు క్రీడల్లోను రాణిస్తు పోలీస్‌శాఖకు గర్వకారణం అవుతున్నారు.ఈనెల 22నుండి 24వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మొదటి ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్స్ గేమ్స్ అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో 50సంవత్సరాల విభాగంలో షార్ట్‌పుట్‌త్రోలో ఆయన ద్వితీయ స్థానం సాధించి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికే వన్నె తీసుకొచ్చారు.బుధవారం రామ గుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అధికారులు,సిబ్బందికి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పలురకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్‌లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పోలీస్‌శాఖ అధికారులు సమ్మయ్యను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి మేమోంటో బహుకరించారు. పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూనే క్రీడల్లోను రానిస్తు పోలీస్‌శాఖకే గర్వకారణం అయ్యాడని అన్నారు.తమ సిబ్బంది ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు క్రీడల్లోను రాణించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా స్థానిక టిసిఒఎ క్లబ్ ఆవరణలో సబ్ కలెక్టర్ రాహుల్ కూడా ఆయనను సన్మానించారు.కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు క్రీడల్లోను రాణించడం అభినందనీయమని ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ డిసిపి సి రాజు,బెల్లంపల్లి ఎఆర్ ఎసిపి సురేందర్,రామగుండం ఏఆర్ ఎసిపి సి ప్రతాప్,ఎంటిఓ ఆర్ఐఎం సంపత్,అడ్మిన్ ఆర్ ఐ వామనమూర్తి ఆర్ ఎస్ ఐ లు శివ,సరిత,ప్రవీణ్,శ్రీహరి,వైద్యులు డాక్టర్ యశ్వంత్,డాక్టర్ అశోక్,కంటి వైద్య నిపుణులు కొంకటి అంజయ్య,సునీత,రిటైర్డ్ ఆర్ఎస్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు...



**మంథని, మే 29 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధి లో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు గా చర్యలు తీసుకుంటున్నామని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గోదావరి వద్ద నిరూపయో గంగా ఉన్న ఫిల్టర్ బెడ్‌కు మరమ్మతులు చేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమధ్యేయం అని మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో మంథని పట్టణం ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఆమె వెంట మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి స్థానిక కౌన్సిలర్ గుండ విజయ లక్ష్మి- పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు నంది అవార్డు అందుకున్న ఏగోలపు జ్యోషిక,కౌశిక్





**సుల్తానాబాద్,మే 29 (నినాదం న్యూస్):** తాము చేసిన సేవలకు గుర్తింపుగా బంగారు నంది అవార్డు 2024 దక్కిందని ఏగోలపు జ్యోషిక, కౌశిక్‌లు సంతోషం వ్యక్తంచేశారు.ఈ మేరకు సుల్తానా బాద్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ చెందిన చిన్నారులు జ్యోతిక కౌశిక్‌లు కరోన విపత్కర సమయంలో చేసిన సేవాకార్య క్రమాలు ,పుట్టినరోజు వేడుకలు,డిసెంబర్ 31 వేడుకలు వద్దని చేస్తున్న కార్యక్రమాలకుగాని బంగారు నంది అవార్డు 2024 ఇందిర ఫౌండేషన్ అధ్యక్షురాలు డా,ఎన్ ఇందిర, ప్రధాన కార్య దర్శి డా.ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో ఇందిర ఆర్ట్స్ ఫౌండే షన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సినీనటులు, దర్శకులు,నిర్మాత పంజాల జైహింద్ గౌడ్, దర్శ కుడు ఎస్వి కృష్ణరెడ్డి,నిర్మాత కె అచ్చిరెడ్డి, చింతకుంట రామ్‌మానిక్, జబర్దస్త్ సునామీ సుధాకర్, సద్దాం హుస్సేన్, చిక్కడపల్లి సిఐ ఏ. సీతయ్య, కళావేదిక పత్రిక ఎడిటర్ రాయవరపు భువన, దర్శిని సినిమా హీరోయిన్ దర్శిని హాజరై బంగారు నంది అవార్డు 2024 అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కా రానికి ఎంపిక ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా క్టర్ ఎన్ ఇందిర, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆలూరి విల్సన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాండూర్ ఎస్ఐగా కిరణ్ కుమార్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా చిలు ముల కిరణ్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు మంచిర్యాల సిసిఎస్‌లో పనిచేస్తున్న ఆయనను తాండూర్ ఎస్ఐ నియమించారు.గతంలో భీమిని, తాళ్ల గురజాల,తాండూర్ ఎస్ఐగా ఆయన పనిచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో శాంతిభ ద్రతల పరిరక్షణకు ప్రజలందరు సహకరించాలని కోరారు. చట్టం ముందు అందరు సమానమే నని అన్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, జూదం, అసాంఘిక కార్యకలాపాలపై అన్ని వర్గాల సహకారంతో ఉక్కుపాదం మోపుతానని అన్నారు.

# కార్మిక కాలనీల్లో విద్యుత్ పునరుద్ధరణకై చర్యలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కార్మిక వాడలలో విద్యుత్ సరఫరా చేయాడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని పలు కాలనీలలో గత కొన్నిరోజులుగా సింగరేణి సంస్థ విద్యుత్ సరఫరా నిలిపివేసిన విషయం స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.అయితే ఆ కాలనీలలో ట్రాన్స్ కో సంస్థ కొత్త విద్యుత్ లైన్లు వేసి పవర్ ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ట్రాన్స్ కో సంస్థ పవర్ ఇవ్వలేక పోయిందని ఆయన తెలిపారు.ఇప్పటివరకి ఆ క్వార్టర్ లకు సింగరేణి సంస్థ విద్యుత్ సరఫరా చేస్తుండేదని,కాని గత కొన్ని రోజులుగా సరెండర్ ఏరియాలకు మెల్లిమెల్లిగా విద్యుత్ సరఫరా నిలిపివేసిందని, నిలిపివేసిన కాలనీలకు ఇంతవరకు ట్రాన్స్ కో సంస్థ విద్యుత్ లైన్లు వేయనందున అక్కడ నివసించే కార్మికుల కుటుంబాలు,కార్మికేతర కుటుంబాలలో నివసించే వృద్ధులు,పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదుల మేరకు వెంటనే సంబంధిత సింగరేణి సంస్థ డైరెక్టర్ తో,ఏరియ జిఎం లతో మాట్లాడగా వారు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా చేస్తామని సుముఖత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని సింగరేణి కార్మిక వాడలలో నెలకొన్న విద్యుత్ సరఫరా పరిస్థితులపై స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా పునరుద్ధరీకరణకై ఆయన చేసిన కృషికి పట్టణవాసులు ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# అంబలి పంపిణీ



**బెల్లంపల్లి మే 29 (నినాదం న్యూస్):** తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియా అంబే ద్కర్ చౌరస్తా వద్ద బుదవారం 27వ రోజు ఉచితంగా అంబలి పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు, నిరుపేదలకు,రోజు వారి కూలీలకు ప్రయాణికులు దాదాపు 500మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.బుదవారం అంబలి దాత పట్టణానికి చెందిన మేడి పుష్పలీల,పున్నంచంద్రు ల మనుమడు క్రాంతికుమార్ స్మారకార్థం కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఉదయం 8గంటలకు ఈ అంబలి పంపిణీ కార్యక్రమం చేసినట్లు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.వేసకాలం దృష్ట్యా ప్రతిరోజు అసోసియేషన్ సభ్యులు అంబలి పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రత్నం రాజం,రంగ రామన్న,గెల్లి జయరాం యాదవ్,గంట శ్రీనివాస్,ముత్తే వెంకట రాజం,కీర్తి మల్లేష్,ఎలిగేటి నరసింహులు,గైని మల్లేష్,డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన టోకెమ్ భీమ్ రావ్(26)అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందాడని మాదారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సోమవారం తన స్నేహితులతో కలిసి సోనా పూర్‌కి పెళ్లికి వెళ్ళాడని, మంగళవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చా డు ఇంటికి వచ్చిన గంట లోపే అతనికి వడదెబ్బ కారణంగా వాంతులు అయ్యాయని, బుధవారం కూడా వాంతులు ఎక్కువ అయ్యేసరికి బందువులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుప త్రికి తీసుకువెళ్లగా,చికిత్స పొందుతు మృతి చెందాడని వైద్యులు తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుని పెదనాన్న టోకెం దోభి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపా రు. ప్రజలు ఎండ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకుండా బయటకు వెళ్ళొద్దని,అత్యవసర పని ఉంటే తప్ప బయటకు వెళ్ళకుండా ఉండడమే ఉత్తమం అని ఎస్ఐ తెలిపారు.

## 2లక్షల విలువైన నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు ఉన్నాయనే విశ్వసనీయ సమాచా రం మేరకు దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల సిఐ మంచిర్యాల తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,డిసిపి అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు మంచిర్యాల ఎసిపి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన పొగాకు పదార్థాల సరఫరాలను, నిల్వలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.వాటర్ ట్యాంక్ సమీపంలోని సునీల్ శర్మ కు చెందిన శ్రీ కామదేను ట్రేడర్స్ లో తనిఖీలు చేయగా 10బ్యాగుల పొగాకు పదార్థాలు లభ్యమయ్యాయని వాటి విలువ సుమారు 2లక్షల రూపాయలు ఉంటుందని,ఈ మేరకు కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తులను మంచిర్యాల ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు అప్పగించినట్లు సిఐ తెలిపారు.

# చిన్నారులలో సృజనాత్మకతను వెలికితీసేందుకే..



**బెల్లంపల్లి మే 29 (నినాదం న్యూస్):** చిన్నారులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ సమ్మర్ గేమ్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 28వ వార్డుకు చెందిన ఏకదంత మిత్రమండలి నిర్వాహకులు బొంతల శ్రీనివాస్, మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఉపాధ్యాయులు ముడిమడుగుల స్వామి తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని వార్డులో ప్రతిరోజు ఈ సమ్మర్ గేమ్స్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.పిల్లలలో దాగివున్న సృజనాత్మకత వెలికి తీసి వారి మేధస్సు పెంచడానికి తోడ్పడే వాటర్ పేయింటింగ్, సైకలాజికల్ గేమ్స్,మెమరీ టెక్నిక్స్ అండ్ మెడిటేషన్,ఎడ్యుకేషనల్ కౌన్సిలింగ్ అండ్ గోల్ సెట్టింగ్, సైన్స్ ప్రాజెక్ట్స్,బేసిక్ ట్రైనింగ్ ఇన్ ఆర్ట్స్,ఆబ్జెక్టివ్ డ్రాయింగ్,మిర్రర్ ఆర్ట్ అండ్ పెయింటింగ్,క్విజ్,ఇంగ్లిష్ వర్డ్ గేమ్స్ లాంటి క్రీడలు చిన్నారులకు నేర్పిస్తున్నామని వారు వివరించారు.ఈ అంశాల వలన చిన్నారులు మానసికంగా,శారీరకంగా దృడంగా ఉండడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.అన్ని చోట్లలోని విద్యావంతులు ఇదేవిధంగా కార్యక్రమాలు చేపట్టినట్లయితే నేటి సమాజంలో పిల్లల పట్ల అతిపెద్ద మహమ్మారిగా మారిన టీవీ,సెల్ ఫోన్ లకు పిల్లలను ఆకర్షితులు కాకుండా వారిని వాటికీ దూరం పెట్టి సమాజంలొ విజ్ఞానవంతు లుగా, మేధావులగా తయారు చేసే ఆస్కారం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భోగే ఇంద్ర కుమార్,భోగె హారిక తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ పరిశీలన...



**మంథని మే 29 (నినాదం న్యూస్):** మంథని మండలం లోని నాగేపల్లి గ్రామ పంచాయతిని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా గ్రామపంచా యతీలోని నర్సరీ, గ్రామీణ క్రీడా ప్రాం గణం, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్,స్మశాన వాటికలను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేసిందని వీటిని వినియోగించుకోవాలని తగు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని MPO అరిఫ్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి జుహీబ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు

### వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ :** ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కేసులో బుధవారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రజాభవన్‌లో బాంబు పెట్టామని.. మరికొద్దిసేపట్లో పేలబోతుందంటూ ఓ వ్యక్తి మంగళవారం పోలీసులకు ఫోన్ చేశాడు. దాంతో అప్రమత్తమైన పోలీసులు ప్రజాభవన్‌కు చేరుకొని అణువణువు గాలించారు. రెండుగంటలకుపైగా తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పద వస్తువులు ఏవీ దొరకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అకతాయి పనిగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి సదరు వ్యక్తి కోసం ఆరా తీశారు. ఈ క్రమంలో నిందితుడు శివరామకృష్ణను పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి డయల్ 100 కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసినట్లుగా గుర్తించారు. భార్యతో గొడవపడి మద్యం మత్తులో ఫోన్ చేసినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. శివరామకృష్ణ ముషీరాబాద్‌లో నివాసం ఉంటుండగా.. అతని స్వస్థలం గుంటూరు జిల్లాగా గుర్తించారు.

## మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మత్తులు

**మహదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ లక్ష్మి బరాజ్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్స్ ÷ల్స్‌లను యంత్రాల సాయంతో అమరుస్తున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బరాజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బరాజ్ దిగువన సీసీ బ్లాక్ అమరుస్తున్నారు. అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

## బ్యాంక్ నగర అధికారిక భాషా అమలు సమితి

# హైదరాబాద్, అర్ధవార్షిక సమావేశం




**హైదరాబాద్, (నినాదం న్యూస్):** బ్యాంక్ నగర అధికారిక భాషా అమలు సమితి (బ్యాంక్ అండ్ ఇన్సూరెన్స్), 2024-25 సంవత్సరానికి హైదరాబాద్ మొదటి అర్ధ సంవత్సరం సమావేశం 28 మే 2024న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ అధ్యక్షత వహించారు. అనిర్బన్ కుమార్ బిస్వాస్, డిప్యూటీ డైరెక్టర్ (ఇంప్లిమెంటేషన్), హోం మంత్రిత్వ శాఖబీ రాజేష్ మహానా, జనరల్ మేనేజర్ - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాబీ డా. కె.వి. ఎస్. ప్రసాద్, జనరల్ మేనేజర్, నాబార్డ్ (ఆంధ్రప్రదేశ్) మరియు ఓం నారా యణ శర్మ, చీఫ్ జనరల్ మేనేజర్-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, అమరావతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీఓఎల్ ఐసీ సభ్య కార్యదర్శి మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అధికారిక భాష) అజయ్ కుమార్ తివారీ స్వాగత ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. ముఖ్య అతిథికి, ప్రముఖులకు, సభ్యులకు స్వాగతం పలికి సభా ఎజెండాను సమర్పించారు. గత అర్ధసంవత్సర సభ నుంచి జరిగిన కార్యక్రమాలను ఆయన సవివరంగా వివరించారు. ఈ క్రమంలో సభ్యుల కార్యాలయాల్లో అధికార భాష అమలు తీరుపై సమీక్షించారు. రాజేష్ కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్, బ్యాంక్ టీఓఎల్ఐసీ ప్రెసిడెంట్ అన్ని సభ్య కార్యాల యాలకు మార్గనిర్దేశం చేశారు మరియు రాజ్‌భాషా అమలులో వేగాన్ని కొనసాగిం చడానికి మరియు నిరంతర పురోగతిని సాధించడానికి వారిని ప్రేరేపించారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ హిందీ అమలు కోసం మన ఆలోచనలు, ఆలోచనా ధోరణిని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. వచ్చే అర్ధ సంవత్స రానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించి, గత అర్ధ సంవత్సరంలో సభ్యుల కార్యాలయాల్లో టీఓఎల్ఐసీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వివిధ హిందీ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులతో సత్కరించారు. ఈ క్రమంలో రాజ్‌భాషా షీల్డ్‌తో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు సభ్యుల కార్యాల యాలను సత్కరించారు. దీని కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అమరావతి), లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, ఎస్ఐడీబీఐ, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, నాబార్డ్-తెలంగాణ హిందీ లో ఉత్తమ ప్రదర్శనకు అవార్డు పొందాయి. డిప్యూటీ డైరెక్టర్ బిస్వాస్ తన ప్రసం గంలో, అధికార భాషా అమలుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ గురించి సభ్యుల కార్యాలయాలు తెలుసుకోవాలని సూచించారు. అధికార భాషకు సంబం ధించిన డేటా విషయంలో సీరియస్‌గా ఉండాలన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ సీడీఓ శ్రీ జితేంద్ర కుమార్ శర్మ ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.






## స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ కోదాడ వార్షికోత్సవంలో జబర్దస్త్ నటులు సందడి

### ఘనంగా స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ తృతీయ వార్షికోత్సవం



**కోదాడ,మే 29 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణం స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ తృతీయ వార్శికోత్సవ వేడుకల్లో జబర్దస్త్ నటులు వినోదిని, అప్పారావు లు సందడి చేశారు. ఈ సందర్భంగా వారు అభిమానులకు హాస్య సన్నీవేషాలు, ఆట పాటలతో అలరించారు. స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు మాతంగి శైలజ నటులను ఆహ్వానించి సన్మానించారు. నటులతో పాటు ప్రముఖ గేయ రచయిత దరువు అంజన్న పాటల తో ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా ఆర్గ నైకేషన్ వ్యవస్థాపకు రాలు మాతంగి శైలజ మాట్లాడుతూ స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ మహిళా సాధికారత కోసం ,మహిళలు అన్ని రంగాల్లో రాణించడం కోసం కృషి చేస్తుందన్నారు. మహిళలు పలు రంగాల్లో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపు గా తమ సంస్థ అవార్డులు అందజేసి ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం పలు రంగాల్లో రాణించిన మహిళలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ తార స్రవంతి, న్యాయవాది సిలి వేరు, స్థానిక మహిళా నాయకురాలు నూనె సులోచన పలువురు నృత్య కళాకారుల పాల్గొన్నారు.

# విద్యార్థినీ, విద్యార్థులకు దుస్తులు వేగంగా కుట్టాలి

**పొదుపు మహిళా సంఘాల యూనిఫామ్ దుస్తుల తయారీ కేంద్రాల పరిశీలించిన మెప్మా పిడి కరుణాకర్, కమీషనర్ యూసుఫ్**



**మిర్యాలగూడ, మే 29(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల స్కూల్ యూనిఫామ్‌లు మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టిస్తున్నామని పేదరిక నిర్మూలన కార్యక్రమ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ ఎర్రమాద కరుణాకర్ అన్నారు. మిర్యాలగూడ పురపాలక సంఘం పరిధిలోని 26 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 3,972 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కుట్టించడం జరుగుతుంది. బుధవారం కరుణాకర్ మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుల దుస్తులు కుట్టే శాంతినగర్ కమ్యునిటీ హాల్, ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీ హాల్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల దుస్తులు వేగంగా కుట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని స్లం సమాఖ్యల పరిధిలో శ్రీనిధి బకాయిలున్న స్లం సమాఖ్యలు జూన్ మూడు లోపు పూర్తిగా చెల్లించాలని లేకుంటే వారిపైన క్రిమినల్, ఆర్ఆర్ యాక్టు కింద కేసులు నమోదవుతాయని అన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు మీ ఇంటి దగ్గర కూడా మిషన్‌తో దుస్తులు త్వరగా కుట్టి పూర్తి చేయాలని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా కుటుంబ పోషణలో భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓలు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహారాజా చిత్రంలో విజయ్ సేతుపతి

పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న తమిళ నటుల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ సేతుపతి. తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, తెలుగు భాల్లో ఓ వైపు హీరోగా.. మరోవైపు నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి మక్కళ్ సెల్వన్ 50 నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి మహారాజా టైటిల్‌తో వస్తోంది. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ అందించింది మక్కళ్ సెల్వన్ టీం. నిరీక్షణ దాదాపు ముగిసిపోయింది. మహారాజా ట్రైలర్ రేపు సాయంత్రం 5 గంటలకు రాబోతుందని మేకర్స్ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. ముఖంపై గాట్లతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని స్టన్నింగ్‌గా కనిపిస్తూ సినిమా ట్రైలర్‌పై క్యూరియాసిటీ పెంచేస్తు న్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రక్తపు మరకలతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని హెయిర్ సెలూన్ ఛైర్‌పై కూర్చు న్నాడు. చెవికి పట్టీ కనిపిస్తుండగా.. పక్కనే పోలీసులు కూడా ఉన్నారు. అసలు ఏం జరిగిందనేది సస్పెన్స్‌లో పెట్టేసి సినిమాపై అంచనాలు పెంచేస్తు న్నాడు డైరెక్టర్. ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనురాగ్ కశ్యప్, మమతా మోహన్ దాస్, నట్టీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

## చూడబోతే వారంరోజుల్లోనే

# పెళ్లి చేసేలా ఉన్నారు

### సోషల్ మీడియా వార్తలపై జాన్వీ కపూర్ వ్యాఖ్య



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో తరచూ చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో భాగంగా ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లిపై వచ్చిన రూమర్స్‌కు చెక్ పెట్టారు. 'ఇటీవల నా పెళ్లికి సంబంధించిన వార్తలు కొన్ని చదివాను. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు రాశారు. పలు ఇంటర్వ్యూల్లో చెప్పిన రెండు, మూడు కథనాలు మిక్స్ చేసి అలా రాశారు. నాకు తెలియకుండానే వారంలో పెళ్లి కూడా చేసేలా ఉన్నారు. నేను ప్రస్తుతం కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్నా' అని చెప్పారు. దీంతో ఈ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఇక ఇటీవల జాన్వీ పెళ్లిపై ఓ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై పెట్టారు. మరోవైపు జాన్వీ తాజాగా సోషల్‌మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో యూజర్లతో చిట్‌చాట్ చేశారు. ఇందులో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన ఫన్నీ రిప్లై వైరల్‌గా మారింది. 'మనం డేట్‌కు వెళ్దామా? అది మంచి స్టోరీ అవుతుంది' అని ఓ యూజర్ అడగ్గా దానికి జాన్వీ సరదాగా స్పందించారు. 'నువ్వు గొడ్డలితో నరికి చంపేసే హంతకుడివి అయితే ఎలా?' అన్నారు. రెడిట్‌ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని జాన్వీ వెల్లడించారు. సోషల్ మీడియా అంటే భయమని ఈ 'దేవర' భామ తెలిపారు. జాన్వీ ప్రస్తుతం' మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మే31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు తెలుగులోనూ రెండు సినిమాల్లో నటిస్తున్నారు.

## త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ

### నందమూరి బాలకృష్ణ వెల్లడి



దివంగత నటుడు నందమూరి తారక రామారావు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ.. అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించడంలో ఫుల్ బిజీగా ఉన్నాడు బాలకృష్ణ. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109లో నటిస్తు న్నాడని తెలిసిందే. అయితే బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశంపై మాత్రం ఎప్పుడు ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉన్నా.. క్లారిటీ మాత్రం మిస్స వుతుంది. చాలా కాలంగా డైలమాలో ఉన్న అభిమానులకు మోక్షజ్ఞ ఎంట్రీ త్వర లోనే ఉండబోతుందంటూ క్లారిటీ ఇచ్చాడు బాలకృష్ణ. విశ్వక్‌సేన్ నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడని తెలిసిందే. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో నాకు మంచి అనుబంధం ఉన్న కొద్దిమందిలో విశ్వక్‌సేన్ ఒకరు. ప్రేక్షకులకు ఏదైనా కొత్తదనంతో కూడిన వినోదం అందించాలని ప్రయత్నిస్తుంటారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రేక్షకులకు పక్కా వినోదాన్ని పంచుతుందని విశ్వసిస్తున్నానన్నాడు. ఇండస్ట్రీకి త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, అడివిశేష్ లాంటి యాక్టర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని నేనెప్పుడూ మోక్షజ్ఞకు చెప్తుంటా. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నవతరం కథలను అందించేలా యాక్టర్లు తమను తాము మార్చుకోవాలని సూచించారు. ఆడియెన్స్ త్వరలోనే విశ్వక్‌సేన్, బాలకృష్ణ కాంబోను చూస్తానని.. దీని ప్రకటన కూడా త్వరలో ఉండబోతుందని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు.

సినిమా నినాదం

## పుష్ప-2...సూసేకి అగ్గిరవ్వ పాట విడుదల

### శ్రేయా ఘోషాల్ గానంతో... దేవిశ్రీప్రసాద్ సంగీతం





అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ సీక్వెల్ 'పుష్ప 2' ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలోని తొలిపాట విడుదలై ఇప్పటికే రికార్డులు సృష్టిస్తుండగా.. ఇప్పుడు రెండో సాంగ్ కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి..' అంటూ సాగే కపుల్ సాంగ్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పుష్ప.. పుష్పరాజ్ .. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డే షేకయింది. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్‌పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్ష క హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే విడు దలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాష ల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్‌పై క్రేజ్ డబులైంది. పుష్ప 2: ది రూల్‌తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమాను లంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు.

## మహారాణిగా వస్తోన్న బాలీవుడ్ నటి కాజోల్




బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్రలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'మహారాజ్ఞి'. చరణ్‌తేజ్ ఉప్పల పాటి దర్శకుడు. ప్రభుదేవా, సంయుక్త, నసీరుద్దీషా, జిషుసేన్ గుప్త, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. సినిమాకు సంబంధించిన పాత్రలను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఈ టీజర్‌లో కాజోల్ యాక్షన్‌తో అదరగొట్టారు. హిందీతో పాటు, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రేవ్ పార్టీ కేసులో నటి హేమకు మరోమారు నోటీసులు



టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సీసీబీ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే మే 27 న వైరల్ ఫీవర్ వల్ల తాను విచారణకు రాలేనంటూ, కొంత సమయం కావాలని కోరుతూ బెంగుళూరు పోలీసులకు లేఖ రాసింది హేమ. దానిని పరిగణలోకి తీసుకున్న పోలీసులు మరోసారి హేమకు నోటీ సులు జారీ చేశారు. మరి ఈసారి హేమ ఎలా స్పందిస్తారో చూడాలి. బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీలో పలువురు సెలబ్రిటీలతోపాటు నటి హేమ కూడా ఉందని టాక్ రావడం తో ఎలర్ట్ అయిన హేమ ఓ ఫేక్ వీడియో రిలీజ్ చేసి హైదరా బాద్‌లోనే ఓ ఫామ్‌హౌస్‌లో చిల్ అవుతున్నాని తెలిపింది. అయితే అక్కడున్న వారిలో హేమ కూడా ఉందని మాదక ద్రవ్యాలు సేవించిందని ఆ సాయంత్రానికే పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు ఆమెను విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసిన సంగతి విధితమే!

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741